విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శుక్రవారం 22 నవంబరు 2024 8 పేజీలు

108 ఎంప్లాయీస్ సమ్మెకు దూరం

-యూనియన్ గౌరవాధ్యక్షులు రవీంద్రనాథ్

విశాలాంధ్ర-విజయవాడ: 108 సర్వీసులలో పనిచేసే మెజార్టీ సభ్యుల డిమాండ్స్ లేనందున ఈనెల 25 తర్వాత జరిగే సమెకు 108 సర్వీస్ ఎంప్లాయిస్ యూనియన్ పాల్గొనడం లేదని ఆ యూనియన్ గౌరవ అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్, అధ్యక్షుడు ఆర్ఎం సుభాని తెలిపారు. గురువారం విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొంతమంది సీనియర్ల ప్రయోజనాల కోసం మెజార్టీ సభ్యుల డిమాండ్లు లేవని వారి స్వార్థం కోసం అతి తక్కువ మంది ఉద్యోగుల ప్రయోజనాల కోసం 80 శాతం మంది ఉద్యోగులు సమ్మె చేయాలని ఒత్తిడి నిమా యూనియన్ వ్యతిరేకించింది. బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఈ నిర్ణయం చేసినట్లు వారు వెల్లడించారు.

అందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవాలని, సర్వీస్ రిజిస్టర్‌గాని సీనియార్టీకి సంబంధించి బ్రేకప్ సర్వీసు ఉన్నందున అందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వవలసిందిగా కోరారు. ఈపీఎఫ్ విషయంలో ఉద్యోగులు, యాజమాన్యం వద్ద మినహాయించాల్సిన మొత్తం పూర్తిగా ఉద్యోగుల దగ్గరే మినహాయిస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యోగి ఎవరైనా సహజంగాని, ప్రమాదవశాత్తు గాని మరణించిన ఎడల వారికి పాతిక లక్షల రూపాయలు (25) ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

పంట రుణాలు మాఫీ చేయాలి

రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము

విశాలాంధ్ర-దాచేపల్లి : వ్యవసాయ పంట రుణాల బకాయిలను తక్షణమే మాఫీ చేయాలని రాష్ట్ర రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని నారాయణపురంలో ఉన్న సీపీఐ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు, చీడ పీడల బెడద, గిట్టుబాటు ధరలు లభించకపోవడం, రుణ భారంతో అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్న నేపథ్యంలో ఒక్కసారి రైతుల రుణాలు మాఫీ చేయాలని పేర్కొన్నారు. ఐదేళ్ళ నుంచి కోరుతున్నా కూడా పట్టించుకోని ప్రధాని నరేంద్ర మోదీ బడా పారిశ్రామికవేత్తలకు మాత్రం లక్షల కోట్లలో రుణాలు మాఫీ చేయడం సిగ్గుచేటన్నారు. డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ రైతు కమీషన్ సిఫార్సుకు అనుగుణంగా సమగ్ర పంటల ఉత్పత్తి వ్యయానికి 50 శాతం కలిపి చట్టబద్ధ ఎంఎస్‌పీలను ప్రకటించాలని మిగతా 2 లో ...

దుర్గా కోఆపరేటివ్ బ్యాంకును రక్షించాలి

వివరాలు 2 లో ...

హామీలు నెరవేర్చాలి

విశాలాంధ్ర-అమరావతి : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు. ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేయాలని పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మున్నగోటి శ్రీనివాసరావు అన్నారు. అమరావతిలోని సీపీఐ కార్యాలయంలో గురువారం అమరావతి మండల సీపీఐ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బి. వేదాంతం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు పట్టణ ప్రాంతాలకు రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలకు మూడు సెంట్లు స్థలాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణం కోసం ఒక్కొక్క ఇంటికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వపరంగా అందజేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ ఏరియా నాయకులు శరణం విజయ మాట్లాడుతూ రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద భవన నిర్మాణ కార్మికుల పని విధానం మెరుగుపరచాలంటే అమరావతి మిగతా 2 లో ...

ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలివ్వాలి-3లో..

పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి - 6లో...

26న గుంటూరులో ధర్నా జయప్రదం చేయండి-8లో..

రబీకి పంటలే...

కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ఈ సంవత్సరం కృష్ణానదికి వరద ప్రవాహం అధికంగా ఉన్నందున శ్రీశైలం, నాగార్జునసాగర్ మరియు ప్రకాశం బ్యారేజ్ కింద ఖరీఫ్ పంటకు సమృద్ధిగా దాదాపు 290 టిఎంసిల నీటిని నవంబరు 11వ తేదీ 2024 నాటికి నీటిని సరఫరా చేశారని మిగతా 2 లో ...

క్రీడలతో ఆరోగ్యం

గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఆరోగ్యవంతమైన జీవితానికి క్రీడలు దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. స్థానిక పట్టాభిపురంలోని డివిజన్ రైల్వే మేనేజర్ కార్యాలయంలో గురువారం సాయంత్రం జరిగిన 2వ డీఆర్ఎం కప్ 2024 క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ, గుంటూరు డివిజన్ రైల్వే మేనేజర్ రామకృష్ణ , రీజనల్ పాస్ పోర్ట్ ఆఫీసర్ శివ హర్ష లతో కలిసి పాల్గొన్నారు. క్రీడాకారులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించి డిఆర్ఎం కప్ -2024 క్రీడా పోటీలు ప్రారంభించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, అనుబంధ శాఖల ఉద్యోగులు క్రీడలు ఆడటం వలన రోజు వారి పని ఒత్తిడి నుంచి రిలీఫ్ పొందవచ్చన్నారు. డివిజనల్ రైల్వే అధికారులు ఇతర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల టీములతోనూ క్రీడా పోటీలు నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. ఇతర శాఖల టీములతో పాల్గొనడం వల్ల క్రీడా నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవడంతో పాటు టీం స్పిరిట్ పెంపొందించుకోవడం తో పాటు ఇతర శాఖలతో సత్సంసబంధాలు ఏర్పడతాయన్నారు. క్రీడా పోటీలలో డివిజన్ పరిధిలో ఆంధ్ర ప్రదేశ్ లోని గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నంద్యాల, తెలంగాణాలోని యాదాద్రి భువనగిరి, నల్గొండ మొత్తం ఏడు జిల్లాల పరిధిలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు క్రికెట్, బ్యాట్మెంటన్, వాలీబాల్, బాస్కెట్ బాల్ క్రీడలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభ అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎడిఆర్ఎం సైమన్, సీపీఎం మనోహర్ రెడ్డి, స్పోర్ట్స్ ఆఫీసర్ దినేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

ఎన్టీఆర్ జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో విలేకరులుగా పని చేయుటకు అభ్యర్థులు కావలెను. కనీస విద్యార్హత ఇంటర్. స్థానిక పరిస్థితులపై కనీసం అవగాహన కలిగి ఉండాలి. తెలుగు భాషలో ప్రావీణ్యం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

జగ్గయ్యపేట, జగ్గయ్యపేట రూరల్, వత్సవాయి, పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం, మైలవరం, రెడ్డిగూడెం, వీరులపాడు, నందిగామ, జి.కొండూరు

సంప్రదించండి..

విశాలాంధ్ర దినపత్రిక

విశాలాంధ్ర ప్రధాన కార్యాలయం,
చంద్రంబిల్డింగ్స్, చుట్టుగుంట, విజయవాడ - 520004.

ఫోన్ :8886782790, e-mail: visalvja@gmail.com

(మొదటి పేజీ తరువాయి)

పంట రుణాలు మాఫీ చేయాలి

కోరారు. కేరళ రాష్ట్రంలో మాదిరిగానే రైతు రుణ ఉపశమన చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించి అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రైతులతో సహా వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.10 వేలు చొప్పున పింఛను సౌకర్యాన్ని కల్పించాలన్నారు. సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం వాటి స్థానంలో తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ప్రతిపాదనను ఉపసంహరించుకొని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని కోరారు. విద్యుత్ బిల్లులను ఉపసంహరించుకోవాలని, ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లను బిగించరాదని పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు షేక్ హుస్సేన్ మాట్లాడుతూ నిర్బంధ భూ సేకరణ చట్టాన్ని విరమించుకొని, 2013 చట్టాన్ని అమలు చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల మూలంగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వ రంగ బీమా కంపెనీల ద్వారా పథకాన్ని అమలు చేయాలన్నారు. దాని ప్రీమియం కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే భరించాలని స్పష్టంచేశారు. సీపీఐ దాచేపల్లి మండల సెక్రెటరీ, ఏఐటీయూసీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమెర వెంకట్రావు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని, రోజువారీ వేతనం రూ.600 చేసి ఏడాదికి 200 రోజుల పనిదినాలు కల్పించాలన్నారు. ఆదివాసీలతో పాటు అటవీ నివాస హక్కులను పరిరక్షించాలని పేర్కొన్నారు. పల్నాడు జిల్లాకు సాగునీరు, తాగునీరు అందించే వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తి చేయాలన్నారు. ఏఐటీయూసీ గురజాల నియోజకవర్గ అధ్యక్షుడు వేముల వెంకటరెడ్డి, రైతు సంఘం సీనియర్ నాయకుడు తెలగాకుల సత్యనారాయణ మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టును రూ.5 వేల కోట్లతో ఆధునీకరించాలని డిమాండ్ చేశారు. పాడి రైతులకు రూ.5 రాయితీ ఇవ్వాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి గాను జాతీయ రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపు మేరకు ఈ నెల 26న దేశ వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసన ప్రదర్శన జరుప తలపెట్టినట్లు రాష్ట్ర రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము చెప్పారు. దీనిలో భాగంగానే నరసరావుపేటలో జరిగే ధర్నాతో పాటు ప్రదర్శనకు ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

హామీలు నెరవేర్చాలి

మండలంలో ఉన్న ఇసుక రీచ్‌లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకీ పెరిగిన ధరలు అదుపు చేయటంలో వైఫల్యం చెందాయని ఆందోళన వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యవసర ధరలు తగ్గించి ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బైరాపట్నం రామకృష్ణ మాట్లాడుతూ సిపిఐ వ్యవస్థాపక దినోత్సవ జయప్రదం చేయటంలో అన్ని వర్గాల ప్రజలను సమైక్యపరచాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని చిన్నకారు రైతాంగ హక్కుల కోసం కార్మికుల హక్కుల కోసం పారిశ్రామిక పెట్టుబడిదారుల మెడలు వంచి హక్కుల పరిరక్షించుటలో ప్రధాన భూమిక నిర్వహించిన భారత కమ్యూనిస్టు పార్టీ 100వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయాలని, దాంట్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల నివాస స్థలం లేని వాళ్లను పార్టీ గుర్తించి అర్జీలు తయారు చేసి ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు సీపీఐ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ కార్యదర్శి కారంపూడి చెన్నకేశవరావు, ఆవుల కోటేశ్వరరావు, ఎన్.రవి, బి.విశ్వనాధ యుగంధర్, ముని, తదితరులు పాల్గొని మాట్లాడారు.

రబీకి ఆరుతడి పంటలే...

కృష్ణా జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ తెలిపారు. నెల నుండి కృష్ణా నదిలో నీటి లభ్యత బాగా తగ్గిపోవడంతో ప్రస్తుతం పై రిజర్వాయర్ల కింద ఉన్న ఖరీఫ్ పంటలకు కావాల్సిన 167 టిఎంసిలను ప్రస్తుతం జలాశయాల్లో నిల్వఉన్న నీటి నుండి సరఫరా చేయాల్సి ఉంది. 2025 జూన్ నెలాఖరు వరకు తాగునీటికి కావాల్సిన 22 టిఎంసిలతో కలిపి మొత్తం 189 టిఎంసీల నీటిపరిమాణం అవసరముంది. శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల నుండి మన రాష్ట్రం వాడుకోగా మిగిలిన వాటా నీరు 114 టిఎంసీలు మాత్రమే. పులిచింతలలో నీటి నిల్వ పరిమాణం 39 టిఎంసీలను త్రాగునీటికి మరియు రాబోవు ఖరీఫ్ పంటకు ముందస్తుగా జూన్ మాసంలోనే సరఫరా చేయుటకు నిలువచేయవలసి ఉంది. 189 టిఎంసీల నీటి లభ్యత ఉండవలసి వుండగా ప్రస్తుతం 114 టిఎంసీల నీటి లభ్యత ఉన్నందున రాబోయే రోజుల్లో నదీ ప్రవాహం నుండి వచ్చే నీటితో నీటి వినియోగం అమలు ద్వారా లోటు భర్తీ చేసుకోవలసి ఉంది. నీటి లభ్యతను మరియు తాగునీటి అవసరాలతో పాటు ఖరీఫ్ పంటను పూర్తి చేయుటకు కావలసిన నీటిని పరిగణలోకి తీసుకొని కృష్ణా డెల్టా కింద రబీ పంటకు అవసరమైన నీటిని సరఫరా చేయుటకు అవకాశం లేనందున రైతులు ఆరుతడి పంటలను మాత్రమే వేసుకోవలసిన దిగా రైతులను కోరుతున్నారు. పులిచింతల జలాశయంలో నిల్వ ఉన్న నీటితో కృష్ణాడెల్టా కింద 2025 ఖరీఫ్ పంటకు మరియు తాగునీటి అవసరాలను తీర్చడం కోసం జూన్ నెల మొదటి వారంలోనే నీటిని సరఫరా చేస్తారని తెలిపారు.

దుర్గా కోఆపరేటీవ్ బ్యాంకును రక్షించాలి

-డిపాజిట్ దారులు, ఉద్యోగులకు న్యాయం చేయాలి

-ఇంటి రుణాలపై ఒకేసారి చెల్లించేలా చర్యలు తీసుకోవాలి

-సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: నగరంలో 97 సంవత్సరాల చరిత్ర గలిగిన దుర్గాకో-ఆపరేటీవ్ బ్యాంకు పేద, మధ్య తరగతి, బలహీన వర్గాల వారికి అందుబాటులో ఉంటూ సేవలందించిందని, ఈ బ్యాంకును రక్షించాలని సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. కొంత మంది స్వార్ధపరుల ప్రయోజనాల వల్ల, కో-ఆపరేటీవ్ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల బ్యాంకు అనుమతి రద్దు చేయబడిందన్నారు. ఈ మేరకు స్థానిక హనుమాన్‌పేట దాసరి భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ బ్యాంకుకి ఆర్థిక పరిపుష్టి ఉందని చెపుతున్న కో-ఆపరేటీవ్ అధికారులు డిపాజిట్ దారులకు చెల్లించాల్సిన మొత్తం రూ.57 కోట్లు మాత్రమే అన్నారు. దుర్గా బ్యాంకుకి ప్రభుత్వ సెక్యూరిటీస్, ఇతర బ్యాంకులలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన మొత్తం సుమారు రూ.64 కోట్లు ఉన్నట్లు చెప్పారు. అలాగే బ్యాంకులో ఇళ్లపై తనఖా రుణాలు తీసుకున్న ఖాతాదారుల నుంచి రూ.42.64 కోట్లు అసలు రావాల్సి ఉందన్నారు. కో-ఆపరేటీవ్ రిజిస్ట్రార్, ఇతర అధికారుల పర్యవేక్షణ లోపంతో సకాలంలో రుణాలు తీసుకున్న వారి నుంచి వసూలు చేయకపోవటంతో వడ్డీలు పెరిగిపోయి రూ.220 కోట్లకు చేరుకుందన్నారు. ఇప్పుడైనా జిల్లా కో-ఆపరేటీవ్ అధికారి చొరవ తీసుకుని ఒకేసారి చెల్లించేలా చర్యలు తీసుకుంటే రూ.42.65 కోట్లకు తోడు వడ్డీతో కొంత మినహాయింపు ఇచ్చిన వసూలు అవకాశం ఉంటుందని సూచించారు. డీఐసీజీసీ ద్వారా ఐదు లక్షల లోపు ఉన్నవారి చెల్లింపులు జరుగుతాయని పేర్కొంటున్న నేపధ్యంలో దుర్గా బ్యాంకు, ఇతర బ్యాంకులలో చేసిన డిపాజిట్లను ఉపసంహరింపజేసి వడ్డీతో సహా చెల్లించే శక్తి ఉన్నందున రూ.5లక్షలకు పైబడిన వారికి చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

థర్డ్ పార్టీకి అప్పగించేందుకు కుట్ర:

దుర్గా బ్యాంకు లైబిలిటీ సుమారు రూ.కోట్లు ఉండగా, ఆస్తులు రూ.63.30 కోట్లు, ఇళ్లపై రుణం తీసుకున్న వారి నుండి అసలు రూ.42.65 కోట్లు వీటిపై వచ్చే వడ్డీ, నగరంలోని మూడు బ్రాంచీలు సొంత భవనాలు కలిగిన ఆస్తి అన్ని పరిశీలిస్తే ఇంకా బ్యాంకు సొంత సొమ్ముతో వ్యాపారం చేయగల శక్తి ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో బ్యాంకు లైసెన్సు రద్దు చేయటం ద్వారా బ్యాంకును అస్థిరపరిచి, ఈ మొత్తాలను కొంత మంది వ్యక్తుల ప్రయోజనానికి అప్పగించేందుకు జరిగే కుట్రలో భాగంగా బ్యాంకు లైసెన్సు రద్దు, లిక్విడేటర్‌ని నియమించటం అన్నారు. సుదీర్ఘ కాలం నగరంలో పేద, మధ్య తరగతి వారికి సేవలందించిన కో-ఆపరేటీవ్ బ్యాంకును తిరిగి కొనసాగించేందుకు స్థానిక పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే చొరవ తీసుకుని బ్యాంకును పరిరక్షించాలని డిమాండ్ చేశారు.

స్టేటస్‌కో ఇచ్చిన హైకోర్టు:

దుర్గా కో-ఆపరేటీవ్ బ్యాంకు లైసెన్సును రద్దు చేయటం, లిక్విడేటర్‌ని నియమించటంపై బ్యాంకు ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు ఆర్థిక, స్థితిగతులతో సంతృప్తి చెందిన న్యాయమూర్తి స్టేటస్‌కో ఇచ్చారని వివరించారు. ఈ సమావేశంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడియ్య, పంచదార్ల దుర్గాంబ, కేవీ భాస్కరరావు, అప్పురబోరు రాము, కొట్టు రమణారావు పాల్గొన్నారు.

ప్రజల్ని, ప్రకృతిని వంచించిన జగన్ ప్రభుత్వం

విశాలాంధ్ర-విజయవాడ: ప్రజలను, ప్రకృతిని 2019-2024 మధ్య వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వంచించిందని, వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని సీఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గానికి చెందిన సామాజిక వేత్త, పరిశోధకులు, పాత్రికేయులు డాక్టర్ డి.ఉదయకుమార్ రచించిన వంచన పుస్తకాన్ని సీఎం గురువారం అసెంబ్లీలోని సీఎంఓ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని, ఆర్థిక విధ్వంసాన్ని, పాలనా వైఫల్యాలను, అణగారిన వర్గాలపై జరిగిన దౌర్జన్యాలను, మహిళలపై అమానుష దాడులను, భూకబ్జాలను వివరిస్తూ 54పరిశోధనాత్మక శ్వేతపత్రాలుగా రచించి వంచన పేరుతో డాక్టర్ ఉదయ్ వెలువరించడం అభినందనీయమన్నారు. విద్యార్థులను, నిరుద్యోగులను, ఉద్యోగులను, వృద్ధులను తన అసమర్ధ పాలనతో వంచించారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ, శాసనమండలి విప్ కంచర్ల శ్రీకాంత్, ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, అమరావతి పబ్లిషర్స్ అధినేత సూర్నేని మోహన్ నాయుడు, తెలుగుయువత ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద్ గౌడ్‌లు పాల్గొన్నారు.

మసీదు మాన్యాల రిజిస్ట్రేషన్ల రద్దు కై ఉత్తర్వులు

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఫతేలంక రెవిన్యూ గ్రామంలో మసీదు మాన్యం భూములకు సంబంధించి ఇప్పటివరకు జరిగిన రిజిస్ట్రేషన్లు రద్దు చేయుటకు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి కట్టా హర్షవర్ధన్ ఏ.పి.వక్ఫ్ బోర్డు సి.ఇ.ఒ.ని ఆదేశించారని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస గౌడ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ సదరు గ్రామంలో సర్వే నెం.21 22/1 నుంచి 22/4, 26 లో ఎ.32-69 సెం,, మసీదు మాన్యం భూములకు సంబంధించి జరిగిన రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలని రిజిస్ట్రేషన్ యాక్ట్ 1908 రూల్ 26(ఐ)(కె)(ఐ) ప్రకారం పై తెలిపిన అధికారులు ఆదేశాలు తో రిజిస్ట్రేషన్లు రద్దు కొరకు చర్యలు తీసుకోవాలని వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ మహమ్మద్ నుహు అలీషా కు ఆథరైజేషన్ ఇస్తూ వక్ఫ్ బోర్డు సిఇవో ఉత్తర్వులు జారీచేశారని, గత 30-40 సంవత్సరాల గా రైతుల పేర్ల తో రిజిస్ట్రేషన్లు పట్టాదారు పాసుపుస్తకాలు జరుగుతున్నాయని ఎట్టకేలకు మసీదు మాన్యం భూములకు చట్ట ప్రకారం రద్దు చేయుటకు ఉత్తర్వులు వచ్చాయని జంపాన తెలిపారు.

గాయని పావని మృతి జీర్ణించుకోలేనిది

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : గాయని బి పావని మృతి జీర్ణించుకోలేనిదని కళాసంస్థల అధినేతలు, ప్రతినిధులు అన్నారు. నగర, నగరేతర ప్రాంతాలలో జరిగిన వందలాది సినీ సంగీత విభావరులలో ఆమె తన గానంతో శ్రోతలను మంత్రముగ్ధుల్ని చేశారని అటువంటి గాయని లేని లోటు తీరనిదన్నారు. కొత్త పూర్ణానందం కళా సంస్థల గదిలో గురువారం సాయంత్రం పలు కళా సంస్థలు ఆమెకు నివాళులర్పించారు. ఎంతో ఉజ్వల భవిష్యత్తు కలిగిన ఆమె ఎన్నో అవార్డులు అందుకున్నారని, ఉన్నత శిఖరాలను అధిరోహించగల గాయని పావని అని అన్నారు. అతి చిన్న వయసులో రోడ్డు ప్రమాదం జరిగి ఆమె మృతి చెందటం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. ఆమె కుటుంబ సభ్యులకు సంతాపాన్ని వెలిబుచ్చారు.

నగరంలో పృథ్వీ టయోటా షోరూమ్

విశాలాంధ్ర-విజయవాడ: స్థానిక గొల్లపూడి బైపాస్ రోడ్డు నందు పృథ్వీ టయోటా షోరూంను సంస్థ చైర్మన్ మాలెంపాటి రమేష్ బాబు తల్లిదండ్రులు మాలెంపాటి సత్యనారాయణ, అంజమ్మ చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పృథ్వీ టయోటా షోరూం మేనేజింగ్ డైరెక్టర్ ఎం. పృథ్వీ, షోరూం సీఈఓ పి. కిరణ్ కుమార్, జనరల్ మేనేజర్ ఖాను శ్రీనివాస్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ పృథ్వీ టయోటా రాజమండ్రి, కాకినాడ ఇప్పుడు విజయవాడలో నూతన షోరూంను ప్రారంభించి నట్లు తెలిపారు. ఈ నూతన షోరూంలో అత్యున్నత సదుపాయాలు, వాహనాల అమ్మకం అత్యున్నతమైన నాణ్యతాప్రమాణాలు కలిగివున్న సర్వీస్ స్పేర్స్ లభిస్తాయన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రారంభ సందర్భంగా 100% ఫైనాన్స్ సౌకర్యంతో వినియోగదారులకు సరికొత్త మోడల్స్ అందుబాటులో ఉన్నాయన్నారు.

కలెక్టర్ బాలాజిని కలిసిన ముడా ఛైర్మన్

విశాలాంధ్ర-మచిలీపట్నం : కలెక్టరేట్ లోని ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ను మర్యాదపూర్వకంగా మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) ఛైర్మన్ మట్టా ప్రసాద్ గురువారం కలిశారు. కలెక్టర్‌కి ఛైర్మన్ పుష్పగుచ్ఛం ఇచ్చారు.

సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు వీఎంసీలోని ఆయా శాఖల్లోని గుమస్తాలు, సూపరిండెంట్లకు, ఎంటర్‌ప్రైజెస్ రిసోర్స్ ప్లానింగ్‌లో కౌన్సిల్ నిర్వహణలో భాగంగా టెక్నికల్ నిపుణులకు గురువారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాంకేతిక పరిజ్ఞానం మెరుగుదలకు కౌన్సిల్ ప్రియంబుల్, ఈఆర్‌పీ ద్వారా ఎలా నిర్వహించాలనే అంశంపై ఈ శిక్షణ, అవగాహన జరిగింది. ఈ కార్యక్రమంలో గుమస్తులు, సూపరిం డెంట్లు వారికి వచ్చిన సందేహాలను ఎక్స్‌పర్ట్‌లను అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కౌన్సిల్ సెక్రటరీ వసంతలక్ష్మి, మేనేజర్ శర్మ, వివిధ శాఖల సూపరిండెంట్లు, గుమస్తాలు పాల్గొన్నారు.

అలరించనున్న లేపాక్షి గాంధీ శిల్ప్ బజార్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : హస్తకళా భిమానుల ను అలరించేలా ఈ నెల 22వ తేదీ నుంచి స్థానిక మేరీస్‌స్టెల్లా ఇండోర్ స్టేడియంలో లేపాక్షి గాంధీ శిల్ప్ బజార్ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ వీసీ,ఎండీ విశ్వ గురువారం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రులు సవిత, సత్యకుమార్ యాదవ్, ప్రజాప్రతినిదులు, ఉన్నతాధికారులు కలిసి ప్రారంభిస్తారని తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ వరకు దాదాపు 100 స్టాల్స్‌లో నిర్వహించే ఈ శిల్ప్ బజార్ ఎగ్జిబిషన్‌లో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన హస్తకళాకారులు, కళానైపుణ్యంతో తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శన అమ్మకాలుయ నిర్వహిస్తారని తెలిపారు.

ధాన్యం తేమ శాతం ఒకే విధంగా ఉండాలి : ఏఓ

విశాలాంధ్ర-గన్నవరం : రైతులు కొనుగోలు కేంద్రానికి రైస్ మిల్లు వద్దకు పంపే ధాన్యం తేమ శాతం ఒకే విధంగా ఉండాలని ఏవో రంగనాథన్ బాబు అన్నారు గురువారం నిడమానూరు గూడవల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో పొలంబడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రబీ సీజన్లో విత్తన శుద్ధి చెయ్యనిసూచించారు రైతులు లాభసాటి పంటలు చిరు ధాన్యాల పంటలు వేస్తే లాభ సాటిగా ఉంటుందని అన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరపేటెందుకు తర్పాల్ ఆడిగాని అన్నారు. ఈ కార్యక్రమం లో. నిడమానూరు సర్పంచి శీలం రంగారావు, గుడవల్లి సర్పంచి కొలుసు వేణు, గ్రామ కార్యదర్శులు రైతులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలివ్వాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పెరిగిన ధరల దృష్ట్యా పేదల గృహ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు కేటాయించాలని సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు పంచదర్ల దుర్గాంబ అన్నారు. గురువారం విజయవాడ 45వ డివిజన్ రోటరీనగర్‌లో పేదలకు ఇళ్ల స్థలాల అర్జీలను రాశారు. ఈ సందర్భంగా దుర్గాంబ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పేదలకు ఇచ్చి హామీ మేరకు నగరాల్లో రెండు సెంట్ల స్థలం, గ్రామాల్లో మూడు సెంట్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వాటి నిర్మాణానికి రూ.5లక్షలు ఆర్థిక సాయం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సహాయ కార్యదర్శి అంజూరి సూరిబాబు, డివిజన్ నాయకులు పడాల తవుడమ్మ, అప్పికొండ లక్ష్మీ అంజూరి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రెండు సెంట్ల స్థలాలు ఇవ్వాలి

నిరుపేదలందరికీ రెండు సెంట్ల స్థలం ఇవ్వాలని డివిజన్ పార్టీ ఇన్‌ఛార్జ్ కొట్టు రమణారావు అన్నారు. గురువారం విజయవాడ కొత్తపేట చేపల మార్కెట్ వద్ద 53,37 డివిజన్‌ల ప్రజలకు ఇళ్ల స్థలాలు అర్జీలు రాశారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ పేదలందరికీ రెండు సెంట్లు స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు కేటాయించాలన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీ అమలు చేయాలని, ప్రభుత్వం వెంటనే నగరాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు ప్రజలకు హామీ ఇచ్చి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు చేశారు. ఇచ్చి మాట నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సహాయ కార్యదర్శి రాయన గురునాథం, మహిళ సమైక్య కార్యదర్శి బంకా ఝాన్సీ లక్ష్మీ, డివిజన్ మహిళ సమైక్య నాయకులు కే.కరుణ, మేరీ, పిల్లి అచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎడ్లంక గ్రామానికి కాజ్వే

విశాలాంధ్ర-అవనిగడ్డ : కృష్ణా వరదల కారణంగా కాజ్వే కొట్టుకు పోయి రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఎడ్లంక వాసులు పడుతున్న ఇబ్బందులు తొలగించేందుకు ఎన్నారై బొబ్బా గవర్ధన్ ముందుకు వచ్చారు. తన స్వగ్రామమైన ఎడ్లంక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న బొబ్బా గోవర్ధన్ కొట్టుకు పోయిన కాజ్వేను తాను పునరుద్ధరణ చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొల్లూరు వెంకటేశ్వరరావు, తెలుగు యువత నాయకుడు మేడికొండ విజయ్, గ్రామ పెద్దలు కొల్లూరి వాసు, పీతా వెంకటేశ్వరరావు, ఒడుగు రవి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ, : రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని జై భీమ్ రాష్ట్ర భారత్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు సముద్రాల అంబేద్కర్ అన్నారు. స్థానిక విలేకరులతో గురువారం మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార మార్గాలు అనే కార్యక్రమంలో భాగముగా నియోజవర్గ సమస్యలపై అంబేద్కర్ స్పందిస్తూ కూటమి ప్రభుత్వము ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా వలంటీరీల వ్యవస్థపైన గ్రామ సచివాలయ శాఖ మంత్రి డోలా వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో వాలంటరీల వ్యవస్థ మనుగడలో లేదని వాలంటీర్లు లేరు అని అనడం విడ్డూరంగా ఉంది అని సముద్రాలు అన్నారు. కూటమి ప్రభుత్వము అధికారంలోకి రాగానే వాలంటీర్లకు నెలకు పదివేల రూపాయలు జీతం గా ఇస్తామని వారి ఉద్యోగానికి భద్రత కల్పిస్తామని వాలంటరీల వ్యవస్థ రద్దు చేయమని ఇచ్చిన హామీలను పునర్ పరిశీలన చేయాలి అని అంబేద్కర్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంబేద్కర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గురుముచ్చు రవి తదితరులు పాల్గొన్నారు

650 ఇళ్లకు 'జియోట్యాగింగ్' : ఎంపీడీఓ

విశాలాంధ్ర -కూచిపూడి : ప్రతి కుటుంబ వివరాలు జియో కోఆర్డినేట్ చేసి గ్రామ సచివాలయాల ఉద్యోగులు మొబైల్ యాప్ లో నమోదు (అప్లోడ్) చేస్తున్న ప్రక్రియను ఆన్లైన్ లో మొవ్వ ఎంపీడీవో జె విమాదేవి గురువారం పరిశీలించారు. ఆమె మొవ్వ-2 సచివాలయంలో నిర్వహించిన సర్వేపై పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఆ సచివాలయ పరిధిలో గల 864 గృహాలలో సిబ్బంది 650 పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. ఎన్.పి. సి.ఐ లో భాగంగా బ్యాంకులలో,పోస్టాఫీస్ లో ఖాతాలో ఉన్న ఖాతాదారులు ప్రతి ఒక్కరు బయోమెట్రిక్ వేసి ఖాతాలను క్రమబద్ధీకరణ చేసుకోవాలనిసూచించారు.

రూ 2.30 లక్షలతో షెడ్లు నిర్మాణం

విశాలాంధ్ర-ఘంటసాల : సూరపనేనివారి పాలెంకు చెందిన పాడి రైతు సూరపనేని రమేష్ కు మినీ గోకులం పథకం ద్వారా మంజూరైన పశువుల షెడ్లు నిర్మాణానికి గురువారం కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తాడికొండ చిన్నా మాట్లాడుతూ పశువుల సంరక్షణకు ప్రభుత్వం మినీ గోకులం పథకం ద్వారా రాయితీపై పాడి రైతులకు షెడ్లు నిర్మిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, గ్రామ టీడీపీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, గ్రామ జనసేన అధ్యక్షులు కొండవీటి పవన్ కుమార్, టీడీపీ నాయకులు కటారి తాతయ్య, సూరపనేని కిషోర్, పర్వతనేని రామకృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ, : కూటమి ప్రభుత్వం తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిరుద్యోగులతో ప్రదర్శన నిర్వహించి ధర్నా చేసారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రవిచంద్ర మాట్లాడుతూ, లక్షలాది మంది నిరుద్యోగులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారన్నారు.నవంబరు మూడు న నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు మొదట ప్రభుత్వం ప్రకటించి తర్వాత దాన్ని ఆరవ తేదీకి ఇస్తున్నట్లు మరో దఫా ప్రకటించిందన్నారు. దాన్ని కూడా వాయిదా వేసి నిరుద్యోగుల్ని చంద్రబాబు సర్కారు వంచన చేసిందని విమర్శించారు.కానీ నేటికీ ఇంకా నోటిఫికేషన్ విడుదల చేయలేదని దుయ్యబట్టారు.16,347 ఉపాధ్యాయ నియామకాల కోసం సుమారు నాలుగు లక్షల మంది నిరుద్యోగులు టెట్ అర్హత సాధించారని తెలిపారు. డీఎస్సీ శిక్షణ కోసం వేలాది రూపాయలు ఖర్చు పెట్టి శిక్షణ తీసుకున్న నిరుద్యోగుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాట మాడుతుందన్నారు. అధికారం చెప్పట్టిన తర్వాత మెగా డీఎస్సీ పై మొదటి సంతకం చేసిన సీయం చంద్రబాబు ఇంతవరకు ఉపాధ్యాయ నియామకాలు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. గత జగన్ ప్రభుత్వం 6,100 పోస్టులతో డీఎస్సీ ప్రకటిస్తే వాటిని కూడా కలుపుకుని మెగా డీఎస్సీ అంటూ 16,347 పోస్టుల్ని ప్రకటించి నేటికీ ఐదు నెలలు గడుస్తున్నా కూడా తేదీలు ఇవ్వకుండా చంద్రబాబు సర్కారు నిరుద్యోగుల్ని దగా చేసిందన్నారు . ప్రైవేట్ ఉద్యోగాలు వదిలేసి నిరుద్యోగులు డీఎస్సీ కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారని తెలిపారు. నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆడు కోవద్దని హితవు పలికారు. బడ్జెట్ సందర్భంగా కూడా డీఎస్సీ నోటిఫికేషన్ గురించి ప్రస్తావించ లేదన్నారు. కూటమి ప్రభుత్వం తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని రవిచంద్ర డిమాండ్ చేసారు. వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు ఐ.శ్రీనివాస్, కె.శివారెడ్డి నిరుద్యోగులు ధర్నాలో పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లోని మరమ్మతులు పూర్తి చేయాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో కలెక్టరేట్ మరమ్మతు పనులపై కలెక్టర్ డీకే. బాలాజీ సంబంధిత అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్ చుట్టు ప్రహరీ పూర్తయినప్పటికీ వాటికి రంగులు ఇతర చిన్నచిన్న పనులు కూడా వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రహరీ బయట చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు వర్షపు నీరు కలెక్టరేట్ నుండి బయటకు వెళ్ళుటకు మురుగునీటి వ్యవస్థను ఏర్పాటు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టరేట్‌కు వచ్చే ప్రజల సౌకర్యం కోసం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్ట చెల్లింపు వినియోగం పద్ధతిలో నిర్వహించాలని,కలెక్టరేట్ లోని ఖజానా, స్ట్రాంగ్ రూం పైకప్పు పనులు సత్వరమే పూర్తి చేయాలని, వర్షం కురిసినపుడు పరిపాలన బ్లాక్ పైకప్పు నుండి నీరు కారకుండా ఏర్పాటు చేయుటకు అంచనాలు రూపొందించాలన్నారు. ఇప్పటివరకు చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులను జిల్లా ఖనిజాల ట్రస్ట్ నిధుల నుండి చెల్లింపులు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని, ఎన్నికల విభాగంపై భాగాన కలెక్టర్ చాంబర్ ఎదురుగా ఏర్పాటు చేసిన టైల్స్ నుండి నీరు కారుతోందా లేదా అనేది పరీక్షించి నివేదిక అందచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్రశేఖరరావు, ముడా ఎస్‌డి పద్మావతి, ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్ ఈఈలు లోకేష్, సుధాకర్ గౌడ్, ఏపి ఈ డబ్ల్యు ఐడిసి ఈఈ కృష్ణారాయన్, కలెక్టరేట్ ఏఓ సిహెచ్. వీరాంజనేయ ప్రసాద్, ఏ విభాగం డిటి అబ్దుల్ జబ్బార్ పాల్గొన్నారు.

రూ.4 కోట్లతో బీటీ రోడ్ నిర్మాణం

విశాలాంధ్ర-కృత్తివెన్ను : గరిశపూడి గ్రామం నుండి చిన చందాల గ్రామం మీదగా పడతడిక గ్రామం వరకు నాలుగు కోట్ల రూపాయలతో నిర్మించే బీటీ రోడ్డుకు బందరు ఎంపీ బాలసౌరి శంకుస్థాపన చేశారు. గురువారం ఉదయం మండలంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఎంపీ తో పాటు స్థానిక శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. చినగొల్లపాలెం గ్రామం లో 40 లక్షల రూపాయలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ కి శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగిన తర్వాత తీరప్రాంత గ్రామాలకు ఎంతో ఉపయోగపడుతుందని ఎంపీ అన్నారు. అలాగే తీర ప్రాంత గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఒడుగు తులసిరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, జనసేన నియోజకవర్గం కన్వీనర్ పంచకర్ల సురేష్, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమలశెట్టి చంద్రమౌళి, నాగిడి చెన్నకేశవరావు, సూరగాని బ్రహ్మం, పిన్నింటి రాంబాబు, నడకుదిటి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

టేనర్‌పేటకు కృష్ణాజలాలు సరఫరా చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ టేనర్‌పేటకు కృష్ణా జిలాలు సరఫరా చేయాలని సీపీఐ మాజీ కార్పొరేటర్ డీవీ రమణబాబు డిమాండ్ చేశారు. గురువారం టేనర్‌పేట కొండ ప్రాంతంలో కృష్ణాజలాలు అందించాలని ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా డీవీ.రమణబాబు మాట్లాడుతూ గత కొంత కాలంగా టేనర్‌పేట కొండ ఎగువ, దిగువ ప్రాంతాలకు మంచినీరు సరఫరా అందక స్థానిక 47.46 డివిజన్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రాంతంలో తారునీరుకు కరువు ఏర్పడిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఎన్ని సార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా సమస్యను పరిష్కారించలేదన్నారు. టేనర్‌పేట బూస్టర్ వెనుక బోరింగ్ పైపులు ఏర్పాటు చేసి దానికి సదరు బూస్టర్ మోటారుకు కనెక్షన్ ఇచ్చి త్రాగునీరు సరఫరా బోర్ ద్వారా ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. కృష్ణానది చెంతనే ఉండి బోర్ నీరు సరఫరా చేసేందుకు స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. అధికారులను ప్రశ్నిస్తే వాడకు నీరు అందిస్తున్నామని సమాధానం చెబుతున్నారన్నారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి గతంలోనే అందించిన కృష్ణాజలాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు సీపీఐ నగర నాయకులు ఆర్.యాకోబ్, కే.వెంకటేశ్వరరావు, బెనర్జీ, తదితరులు పాల్గొన్నారు.

వరి కోతలు

విశాలాంధ్ర-కూచిపూడి : ఈ ఏడాది సార్వాసీజనులో అధిక శాతం రైతులు యంత్రాలతో వరికోత వైపే మొగ్గు చూపిస్తున్నారు. వాతావరణం సజావుగా లేకపోవడమే దీనికి కారణం. ఖరీఫ్ సీజన్లో రైతులను అకాల వర్షాలు అతలాకుతలం చేయడంతో రైతులు తీసుకున్న నిర్ణయంతో వరి కోత మిషన్లకుడిమాండ్ పెరిగింది. దీనితోమొవ్వ మండలంలోని 21 గ్రామాలలో యంత్రాలపై వరి కోత ఊపందుకుంది. ఎకరానికి మూడు వేల ఐదు వందల రూపాయలు చెల్లించి కోత, పోత కూడా పూర్తి చేసుకుని ట్రాక్టర్ల పై ఇండ్ల వద్దకు తెచ్చుకొని ఆరబెట్టుకుంటున్నారు. దీనితో ఎకరానికి మూడున్నర నుంచి నాలుగున్నర వేల లోపు ధాన్యం ఇంటికివచ్చేస్తోందని రైతులు పేర్కొంటున్నారు. గత రెండు మూడు రోజులుగా ఒకవైపు ఎండలు ఒకవైపు మబ్బులు పడుతూ ఉండటంతో ఎవరికి వారు తయారైన వరిపైరు కోసుకునే పనిలో నిమగ్నమైనారు.

గ్రంథాలయ వారోత్సవాల్లో విశ్వభారతి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక షా గులాబ్ చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో ఆఖరి రోజు నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విశ్వభారతి విద్యార్థులు వివిధ కేటగిరీల్లో 27 మంది విద్యార్థులు బహుమతులు సాధించిచారు. గురువారం ఈ మేరకు విజేతలకు అభినందించే కార్యక్రమాన్ని పాఠశాల నిర్వహించారు బహుమతులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ అభినందించారు.

వలంటీర్ వ్యవస్థ ను పునరుద్ధించండి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే వలంటీర్ వ్యవస్థను పునరుద్ధరించాలని ముస్లిం సంక్షేమ సంఘం ఏపీ అధికార ప్రతినిధి మహమ్మద్ సద్రుద్దీన్ ఖురేష్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. వాలంటీర్ వ్యవస్థను గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వం తరుపున సంక్షేమ ఫలాలను అందించి ప్రజలకు ఎంతో మేలు చేకూర్చింది. అలాంటి వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం గా నిలిచిందన్నారు. వాలంటీర్ లకు ఇచ్చే వేతనం తక్కువ అయిన రాష్ట్ర ప్రజలకు ఆ వ్యవస్థ వల్ల ఎంతో మేలు జరిగిందని చెప్పాలన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో వాలంటీర్ల కు వేతనం%శ్% 10 వేలు ఇస్తానని హామీ ఇచ్చి, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వ్యవస్థ ఉండటం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, ప్రజలకు ఎంతో మేలు జరుగుతోంది కాబట్టి వాలంటీర్ వ్యవస్థ పై అసెంబ్లీలో దీని పై చర్చించి వెంటనే అమలుపరచలని ఆయన కోరారు.

ఘనంగా ప్రపంచ ముత్స్యకారుల దినోత్సవం

విశాలాంధ్ర-ఘంటసాల: ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటశాల నందు ప్రపంచ మత్స్య దినోత్సవంను మత్స్యకారులు, రైతులతో నిర్వహించడం జరిగినది. కె.వి.కె., సమన్వయకర్త డాక్టర్ సుదారాణి మాట్లాడుతూ. మత్స్యకారులకు గుర్తింపును అందించడం కోసం, మత్స్య పరిశ్రమకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలనే ఆకాంక్షతో ఆరోగ్య కరమైన సముద్ర పర్యావరణ వ్యవస్థల ఈ ప్రపంచ మత్స్య దినోత్సవంను (ప్రాముఖ్యతను తెలియ పరచడానికి నవంబర్ 21 న జరుపుకొంటారు. కె.వి.కె., మత్స్య శాస్త్రవేత్త జె.యశ్వంత్ కమార్ మాట్లాడుత ప్రతి సంవత్సరం నవంబర్ 21 న జరుపుకొనే ప్రపంచ మత్స్ర దినోత్సవం . ఆరోగ్య కరమైన సముద్ర పర్యావరణ వ్యవస్థల (ప్రాముఖ్యత గురించి తెలియ పరచడం, ప్రపంచంలోని మత్స్య సంపదను కాపాడుకునే విధంగా తీసుకోవలసిన చర్యలు గురించి వివరించారు. మత్స్య వనరులు లక్షలాది మందికి ఉపాధిని అందిస్తుంది. అలాగే మత్స్యకారా సొసైటి చెరువులలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజువాణి, డా.ఎం రేవతి, డా. కృష్ణవేణి, డా? వెంకటలక్ష్మి, మత్స్యకారులు పాల్గొన్నారు.

గుబాళించిన 'శ్రీకృష్ణ పారిజాతా'లు

విశాలాంధ్ర-కూచిపూడి : నాట్యాచార్యుల ఇల వేల్పైన శ్రీ బాల త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద గల శ్రీ సిద్ధేంద్ర యోగి వేదిక మీద గురువారం ప్రదర్శించిన శ్రీకృష్ణ పారిజాతం కూచిపూడి నృత్య రూపకం సువాసనలతో గుబాళించి పండిత పామరులను అలరింపజేసింది. డాక్టర్ వెంపటి చినసత్యం రూపుదిద్దగా ఆయన శిష్యురాలు శుభ ఆధ్వర్యంలో ప్రదర్శించిన కళాకారులను ప్రేక్షకులు అభినందించి ఆదరించారు. శ్రీకృష్ణునిగా ప్రణుషాకారెడ్డి, సత్యభామగా అంబికా శ్రీ సిద్ధాబత్తుల, రుక్మిణిగా ప్రణవి యెర్రమరెడ్డినారదునిగా సంధ్యపిరాట్ల తమ పరిధిలో మేరకు ప్రదర్శించి నృత్య రూపకాన్నిఅలరింపచేశారు. మృదంగంపై గణేష్ రావు, వైలెన్ పై సి కె విజయ రాఘవన్, వేణుగోపాల్ బాబు, మేకప్ మురళి నిర్వహించగా సిహెచ్ శ్రీనివాస్ పర్యవేక్షించారు. వేదాంతం రాధేశ్యాం కూచిపూడినాట్య శిల్పారామం సారధ్యంలో కొనసాగిన ఈ కార్యక్రమాన్ని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పెదపూడి) మేనేజర్ సిహెచ్ పరమేష్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజాచార్యులతో పాటు నిర్వాహకులు డాక్టర్ వేదాంతం రాధేశ్యాం, డాక్టర్ చింతా రవిబాలకృష్ణ, పసుమర్తి రత్తయ్య శర్మ, డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు యువ కళాకారులు పాల్గొన్నారు.

14 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో ఏర్పాటుచేసిన 14 ధాన్యం కొనుగోలు కేంద్రాలు(రైతు సేవా కేంద్రాలు)లో నిర్వాహకులు రైతులుగా అందుబాటులో ఉండటంతో పాటు ఏ విధమైన తేడాలు రాకుండా ధాన్యం కొనుగోలు చేయాలని మండల తహసిల్దార్ కె మస్తాన్ ఆదేశాలు జారీ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో గురువారం వీఆర్వోలు, కొనుగోలుకేంద్రాలసిబ్బందితో, సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఈయనతో పాటు డిటి సిహెచ్ రఘురాం, రిసర్వే డిటి పి జగన్ మోహన్ రావు, మండల వ్యవసాయ అధికారి కె శివప్రసాద్ , ఆర్ ఐ ఏ విజయ్ దుర్గతదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక దురాక్రమణలను వెంటనే తొలగించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : చిలువూరు గ్రామం మాదిగ పల్లె శ్మశాన వాటిక దురాక్రమణలను తొలగించాలని, శ్మశాన వాటికకు నిర్దిష్ట రహదారి ఏర్పాటుకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో హైకోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్న అధికారులపై కోర్టు ధిక్కరణ ఎస్సీ, ఎస్టీ అత్యాచారాలు చట్టాల కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరు నాగరాజు మాదిగ డిమాండ్ చేశారు. గురువారం మంగళగిరి పట్టణంలోని బీబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలువూరు మాదిగ పల్లెకు సంబంధించిన స్మశాన వాటిక నిర్దిష్ట రహదారి లేకపోవడం వల్ల వ్యక్తి మరణానంతరం మృతదేహాన్ని సదరు స్మశాన వాటికకు తీసుకుపోవాలంటే ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అభ్యస ఫౌండేషన్ చైర్మన్ చిలువూరు ప్రసాద్, ఎమ్మార్పీ ఎస్ నాయకులు నవీన్ మాదిగ, పులి ప్రభుదాసు, కొమ్ము ఆనంద్, కొమ్ము వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-తెనాలి : సెంట్రల్ గవర్నమెంట్ నమస్తే స్కీం స్వచ్ఛంద కార్పొరేషన్ వారు తెనాలి పురపాలక సంఘంలోని 8మంది స్కావెంజర్స్‌కి 9రకాల పిపిఈ కిట్లు పంపిణీ చేసినట్లు గురువారం మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. అనంతరం 15,16, 25,26వ వార్డులలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నలు శానిటేషన్ పనులను పరిశీలించారు. వార్డులోని ప్రజలతో మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది చేయు సర్వేలకు ప్రజలు సహకరించాలని కోరారు. శానిటేషన్ వర్కర్లకు తగిన సూచనలు సలహాలు నిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ హెలెన్ నిర్మల, అసిస్టెంట్ ఇంజనీర్ సూరిబాబు, సచివాలయం సిబ్బంది, శానిటేషన్ కార్మికులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

షారోన్ అంతర్జాతీయ అవార్డుకు డా.యశోధర ఎంపిక

విశాలాంధ్ర, తెనాలి : పెన్నీ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతి ఏడాది అందిస్తున్న షారోన్ అంతర్జాతీయ అవార్డుకు డాక్టర్ యశోధర పువ్వాడను జ్యూరీ ఎంపిక చేసిందని సంస్థ డైరెక్టర్ ప్రదీప్ దోనేపూడి గురువారం తెనాలిలో మీడియా సమావేశంలో చెప్పారు. కెనడా దేశానికి చెందిన షారోన్ డాక్టర్ జ్ఞాపకార్థం ప్రతి ఏడాది డాక్టర్లకు ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందజేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రముఖులు పాల్గొంటారని చెప్పారు.

25న చర్చా గోష్టి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాజ్యాంగ దినోత్సం సందర్భంగా ఈ నెల 25వ తేదీన రామన్న పేటలో ఉన్న జనచైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో 'రాజ్యాంగాన్ని కాపాడుకుందాం' అనే అంశంపై చర్చా గోష్టి జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో జరగనుందని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో న్యాయశాస్త్ర ప్రొఫెసర్‌గా పని చేసిన ఎన్.రంగయ్య ప్రధాన వక్తగా, మాజీమంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావులు మాట్లాడనున్నట్లు తెలిపారు.

రైతుకు అన్ని విధాల మేలు జరగాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్రంలో నూటికి 68 మంది వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారని రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం తాడేపల్లి బైపాస్ రోడ్‌లో సిరి గ్రీన్ జ్యువెలరీ అపార్ట్మెంట్ వాసులు శ్రీనివాస్ రెడ్డికి సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి నెత్తురుని చెమటగా మార్చి శ్వేదం చిందించి పండించిన పంట కోసం ప్రయత్నం చేసిన కాలంలో రైతాంగం ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రభుత్వాలు పెడచెవిన పెడితే రైతాంగం అగమ్యగోచరం పరిస్థితుల్లో ఉంటే వారికి అండగా ఉండడం కోసం తెలుగు రైతు విభాగం ఈ రాష్ట్రంలో విశేషమైన కృషిని నిర్వహించిందని తెలిపారు. కష్టపడి దేశానికి తిండి పెడుతున్న రైతుకు అన్ని విధాల మేలు జరగాలన్నారు. ఆరుగాలం కష్టపడి పనిచేసే రైతుకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. ఇదే నారా లోకేష్ ఆశయమని అన్నారు. అగ్రికల్చర్ మిషన్ చైర్మన్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వైస్ చైర్మన్‌గా తాను ఉన్నామని, మరో పది మంది ఐఏఎస్, ఆచార్య ఎన్జీ రంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఇందులో సభ్యులుగా ఉన్నారని చెప్పారు. ఏ ఆశయంతో సీఎం చంద్రబాబు నాయుడు తనకు అవకాశం కల్పించారో ఆ ఆశయానికి కట్టుబడి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, అగ్రికల్చర్ వైస్ అనపర్తి రామకృష్ణారెడ్డి, మన్నవ శ్రీనివాస్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు శివ సాంబిరెడ్డి, తెలుగు రైతు గుంటూరు పార్లమెంటు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, టీడీపీ తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గురవయ్య కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నగర విద్యా చరిత్రలో దశాబ్దాలుగా శ్రీ మాజేటి గురవయ్య విద్యాసంస్థలు మంచి విద్యాబోధనతో పాటు విద్యార్థుల సమగ్ర వికాసానికి కృషి చేస్తున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవ పెద్ది విజయలక్ష్మి పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా తమ విద్యార్థులు కేంద్ర గ్రంథాలయ శాఖ నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి ఎన్.మోహనకృష్ణ ప్రథమ బహుమతి, వక్తృత్వ పోటీలో తృతీయ బహుమతి సాధించారన్నారు. షేక్ సాదిక్, వరుణ్ సాయి, ప్రభాకర్ క్విజ్ పోటీల్లో ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమలు సాధించారని చెప్పారు. శ్రీకృష్ణ దివ్యజ్ఞాన సమాజం వారు నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో కూడా మోహనకృష్ణ మంచి ప్రతిభను ప్రదర్శించి తృతీయ బహుమతి సాధించి కళాశాల కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేశాడని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల సహ విద్యార్థులు, అధ్యాపకులతో పాటు కార్యదర్శి, కరస్పాండెంట్ మాజేటి వెంకట రామకోటి ముత్యాలు విజేతలకు అభినందనలు తెలియజేశారు.

కావలి గ్రీష్మ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఆంధ్ర ప్రదేశ్ మహిళ సహకార ఆర్థిక సంస్థ ఛైర్ పర్సన్‌గా కావలి గ్రీష్మ గురువారం ఉదయం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న మహిళా ప్రాంగణంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. మాజీ స్పీకర్ ప్రతిభా భారతి తన కుమార్తె కావలి గ్రీష్మపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం ఛైర్‌పర్సన్ గ్రీష్మ మీడియాతో మాట్లాడుతూ మహిళలు, పిల్లలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని పేర్కొన్నారు. నాకు ఈ పదవినిచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ పదవిలో వున్నంత కాలం ఎటువంటి స్వార్థం లేకుండా మహిళల అభ్యున్నతి కోసం పని చేస్తానన్నారు. అనంతరం మహిళా ప్రాంగణంలో టైలరింగ్ , బ్యూటీషియన్ కోర్సులు చేసిన వారికి సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ కుటుంబ సభ్యులు, మహిళా ప్రాంగణం మేనేజర్ సిహెచ్ రమణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

అకౌంట్స్ రికార్డుల పరిశీలన

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు పరీక్షా భవన్‌లో గురువారం జోన్-3 పరిధిలోని మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న టీజీటీ, పీజీటీ, ప్రిన్సిపల్స్, సీపీఎస్ అకౌంట్స్ రికార్డులను మోడల్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్ ఎన్‌వీ రవి సాగర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మోడల్ స్కూల్స్ జీతభత్యాలు సొసైటీ పరిధిలో ఉండేదని, అనంతరం 2024 జూలై నుంచి వారి జీతభత్యాలు ప్రభుత్వ పద్దు 010 నుంచి ఇవ్వటం జరుగుతుందన్నారు. కావున వారి సీపీఎస్ అమలు తీరును డిసెంబర్ 2021 నుంచి జూన్ 2024 వరకు జోన్-3 పరిధిలోని 32 మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న సిబ్బంది సీపీఎస్ రికార్డులను పరీక్షా భవన్‌లో పరిశీలించామని అన్నారు. జోన్ పరిధిలోని 32 మోడల్ స్కూల్స్ పనిచేస్తున్న అందరు ప్రిన్సిపాల్స్ తప్పక ప్రభుత్వ నిబంధనలను పాటించి కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం కింద వారి జీతం నుంచి చందా మినహాయించి జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ కార్యాలయం నుంచి ఏఎంఓ డాక్టర్ కె.ధర్మ కుమార్, మోడల్ స్కూల్స్ ఏఓ బి.సూర్య నారాయణ పాల్గొన్నారు.

గుంటూరు మలబార్‌లో 30 వరకు 'వెండి ఆభరణాల ప్రదర్శన'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వెండి అనేది సాంప్రదాయకంగా ఒక విశిష్టతను సంతరించుకుంటుందని, ఇది ఆధునికతతో..గాంభీర్యంతో ముడిపడి ఉంటుందని, అటువంటి ఆభరణాలను గుంటూరు పట్టణ మగువలకు అందుబాటులో ఉంచాలన్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఈ నెల 30వ తేదీ వరకు గుంటూరు మలబార్ షోరూమ్‌లో 'వెండి ఆభరణాల ప్రదర్శన' ఉంటుందని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మార్కెటింగ్ మేనేజర్ గోపికిరణ్ తెలిపారు. గుంటూరు లక్ష్మీపురంలో ఉన్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్‌లో గురువారం సాయంత్రం 'వెండి ఆభరణాల ప్రదర్శన'ను మేనేజ్‌మెంట్ టీం మెంబర్స్ సమక్షంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపికిరణ్ మాట్లాడుతూ వెండి ఆభరణాల ప్రదర్శనలో భాగంగా వెండి సామాగ్రి, పట్టీలపై 25శాతం వరకు తగ్గింపు ఉంటుందన్నారు. వెండి ఆభరణాల ఎమ్మార్పీ విలువలపై 10 శాతం తగ్గింపు కూడా ఉంటుందని పేర్కొన్నారు. తమ వినియోగదారులకు ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు, ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి..ఆభరణాలకు జీవిత కాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ, బంగారం మార్పిడిపై జీరో శాతం తగ్గింపు ఉంటుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్లు నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ, జీఐఏ ధ్రువీకరించిన వజ్రాభరణాలు..బై బ్యాక్ గ్యారంటీ..నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్ జీవితకాల నిర్వహణ మలబార్ గోల్డ్ ప్రత్యేకత అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టోర్ హెడ్ నదీర్, స్టోర్ మేనేజర్ వినయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

'డిజిటల్ అరెస్టు'కు భయపడవద్దు: ఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఎవరైనా సాధారణ లేదా ఆన్‌లైన్ యాప్స్ ద్వారా కాల్స్ చేసి 'డిజిటల్ అరెస్టు' చేస్తున్నామంటే భయపడవద్దని, డిజిటల్ అరెస్టు పట్ల అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద కాల్స్ వస్తే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. ఈ మధ్యకాలంలో అత్యధికంగా సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్ పేరుతో ముంబై, ఢిల్లీ నగరాల నుంచి పోలీస్, ఇన్కమ్ టాక్స్, సీబీఐ, ఎన్ఐఏ, ఏసీబీ తదితర శాఖల అధికారులుగా నటిస్తూ సాధారణ కాల్స్, వాట్సాప్, టెలిగ్రాం, స్కైప్ తదితర ఆన్‌లైన్ యాప్స్ ద్వారా నకిలీ ఫోన్ కాల్స్, వీడియో కాల్స్ చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. మాదకద్రవ్యాలు, మనీలాండరింగ్ కేసుల్లో వారి ప్రమేయం ఉన్నట్లు నమ్మించి, వారిని అరెస్టు చేస్తున్నామని బెదిరించి, అరెస్టు కాకుండా ఉండాలంటే ఆపరాధ రుసుము చెల్లించమని డబ్బులను కాజేస్తున్నారన్నారు. ప్రజలు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్‌కు స్పందించవద్దని అన్నారు. సైబర్ ద్వారా జరిగే నేరాలను కేవలం అవగాహన ద్వారానే వేగంగా అడ్డుకట్ట వేయగలమన్నారు.

ప్రజలు తెలుసుకోవలసిన విషయాలు..

ప్రభుత్వ సంస్థలు వీడియో/ఆడియో కాల్స్ లేదా మెసేజ్‌లు ద్వారా అరెస్టులు చేయవన్నారు. బ్యాంకులు/ బ్యాంకింగ్ రంగ సంస్థలు ఏవి కూడా వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు లేదా బ్యాంకు వివరాలు ఎప్పుడూ అడగవని, ఆ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా, ధైర్యంగా ఉంటూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి డిజిటల్ అరెస్ట్ మోసాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని తెలిపారు.

సమగ్ర కుల గణనా చేపట్టాలి

విశాలాంధ్ర-మంగళగిరి : జాతీయ స్థాయిలో నిర్వహించే జనగణనతో పాటు సమగ్ర కుల గణన జరపాలని ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు డిమాండ్ చేశారు. గురువారం మంగళగిరి పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల గణన చేపట్టాలని కోరుతూ ఈనెల 25వ తేదీన రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించాలని ఆయన పిలుపునిచ్చారు. జాతీయ పార్టీలు ఓబీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తూ తమ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని కేశన శంకర్రావు విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేక వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి శివరాం బాబాజీ, ఆలా శివాజీ, జి.వరప్రసాద్, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఘర్షణలకు పాల్పడే వారిపై చర్యలు

విశాలాంధ్ర-మంగళగిరి : మద్యం మత్తులో ఘర్షణలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి ప్రజాజీవనానికి భంగం వాటిల్లేలా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చట్టపకారం కఠిన చర్యలు తీసుకుంటామని మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ హెచ్చరించారు. రూరల్ పరిధిలోని ఆయా గ్రామాలలో మద్యం సేవించి ఘర్షణలకు పాల్పడిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజాజీవనానికి ఇబ్బంది కలిగిస్తే అటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఆయా గ్రామాలలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా తిరుగు తుంటే మంగళగిరి రూరల్ పోలీసులకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పోలీసులు నిఘా ఉంటుందని ఎస్ఐ సిహెచ్ వెంకట్ తెలిపారు.

ఉండవల్లి శ్రీదేవిని కలిసిన మంద కృష్ణమాదిగ

విశాలాంధ్ర-తాడేపల్లి : మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవిని గురువారం ఆమె కార్యాలయంలో మందకృష్ణ మాదిగ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీలు ఏ పార్టీలో ఉన్నా వారిని అవమాన పరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. వైసీపీలో ఉండవల్లి శ్రీదేవిని అవమానించారని, గత ఐదేళ్లలో ఏ కార్పొరేషన్‌కి నిధులులేవన్నారు. గతంలో ఎస్సీ వర్గీకరణ చేసింది నేనే చేయబోయేది నేనే అంటూ కంకణం కట్టుకున్న వ్యక్తి చంద్రబాబు అన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్‌ను అతి తక్కువ సమయంలో రెండు నెలలలో విడుదల చేయాలని డీఎస్సీ కమిషన్‌ను కోరామని, ప్రభుత్వాన్ని కూడా పెద్దమనసు చేసుకుని సమయం తగ్గించాలని కోరతామన్నారు. రిజర్వేషన్ ఫలాలు అన్ని వర్గాలకు అందాలని, మాదిగ వర్గాలు అన్ని విధాలా వెనుక పడ్డాయన్నారు. అన్ని వర్గాల పిల్లలకు ఫలాలు అందాలని కోరుతున్నామని, చంద్రబాబు హయాంలోనే మాదిగల ఉద్యమం పెద్ద ఎత్తున లేచిందని, మాదిగలు బలపడ్డారని అన్నారు. మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి మాట్లాడుతూ వర్గీకరణకు నిలిచిన వ్యక్తి మంద కృష్ణ మాదిగ అన్నారు. తెలుగుదేశం అంటే మాదిగలకు పెట్టింది పేరని, అన్ని నామినేటెడ్ పోస్టులకు చంద్రబాబు పెద్దపీట వేశారన్నారు.

ఆక్రమణ చెరలో బ్రహ్మం గారి గుడి స్థలం

విశాలాంధ్ర-దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని నారాయణపురం బంగ్లా కూడలి ప్రాంతంలో ఉన్న బ్రహ్మం గారి గుడి స్థలం ఆక్రమణకు గురౌతుందని స్థానిక విశ్వ బ్రాహ్మణ సంఘీయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వారంతా కలిసి గురువారం తహశీల్దార్ కుటుంబరావు, కమిషనర్ ఎంవీ అప్పారావుకు వినతిపత్రం అందజేశారు. గుడి స్థలంలో మట్టి తోలకం పనులు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. దీనిపై తగిన చర్యలు తీసుకొని వాటిని నివారించాలని కోరారు. వారిలో శ్రీ రాందాసు ఆంజనేయులు, తేనేపల్లి నరసింహాచారీ, సిద్ది వెంకటేశ్వర్లు, పాసుగంటి శ్రీనివాసరావు, కటకం రమేష్, సుబ్రమణ్యాచారీ, యర్రబ్బాయి తదితరులు ఉన్నారు.

రేపు బీఎస్పీ ఆధ్వర్యంలో చలో యడవల్లి

విశాలాంధ్ర-దాచేపల్లి : ఈ నెల 23న చలో యడవల్లి కార్యక్రమాన్ని చేపట్టినట్లు బీఎస్పీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు బూదాల బాబూరావు చెప్పారు. గురువారం నారాయణపురం ఆర్ అండ్ బీ బంగ్లాలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దళిత రైతులకు సంబంధించిన సొసైటీలను రద్దు చేసి తీసుకున్న 416 ఎకరాల భూములను తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఎస్పీ గురజాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ నాగేండ్ల యోబు మాట్లాడుతూ యడవల్లిలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాలు, దళిత సంఘాల నాయకులను కోరారు. స్థానిక నేతలు పల్లపు విష్ణు, పల్లపు కోటేశ్వర రావు, నాగేండ్ల ప్రతాప్, వినుకొండ రాజు పాల్గొన్నారు.

పొలం డాక్యుమెంట్లు పోయినవి

నల్లగొర్ల నాగేశ్వరరావు ఉరఫ్ శివ నాగేశ్వరరావు, తండ్రి నల్లగొర్ల వెంకయ్య, డి.నెం. 10-60/బి కొన్నలగడ్డ గ్రామం, గుంటూరు రూరల్, గుంటూరు జిల్లా అనే అతనికి సంబంధించిన పొలం డాక్యుమెంటు డి.నెం.812/1995 తాడికొండ కార్యాలయంలో రిజిస్టర్ అయినది. ది 15.11. 2024న డాక్యుమెంట్లు తీసుకొని బైక్ పై ఇంటి నుండి గోరంట్ల వెళుతూ ఉండగా మార్గ మధ్యలో పోయినవి. దొరికిన యెడల ఈ ఫోన్ నెంబర్ కు తెలుపగలరు.

సెల్: 9121630115

పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : తాళ్లూరి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబూరావు, చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షుడు చంద్ర కొండలరావు కోరారు. గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలతో పత్తి దిగుబడి గణనీయంగా తగ్గిందని, దీంతో పాటు పత్తి ధర మరింత పతనమయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి పంట సాగుకు పెట్టిన పెట్టుబడి ఖర్చులు వస్తాయని, లాభాలు లేకపోయినా అప్పులు తీర్చుకోవచ్చని రైతులు భావించారని వెల్లడించారు. ఇలాంటి సమయంలో రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం రంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) నిబంధనల పేరుతో కాలయాపన చేస్తుందని ఆగ్రహం

వ్యక్తం చేవారు. పత్తిలో తేమ ఉందని పేచి పెడుతున్నారని, నిబంధనల సుడిగుండంలో రైతులు పత్తి అమ్ముకోడానికి అవస్థ పడుతున్నారని వెల్లడించారు. గత్యంతరం లేక పత్తిరైతులు రోడ్డెక్కె పరిస్థితి నెలకొందన్నారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ, సీసీఐ సమన్వయ లోపం పత్తి రైతులకు శాపంగా మారిందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే నష్టపోయిన పత్తిరైతులను ఆదుకోవటానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గ్రామీణ రహదారులపై యూజర్ చార్జీలు విధింపు విరమించాలి...

జాతీయ రహదారుల తరహాలో రాష్ట్రంలోని గ్రామీణ రోడ్లపై యూజర్ చార్జీలు వసూలు చేసే విధానాన్ని ప్రవేశపెడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించటం అమానుషమని, ఇది ప్రైవేటీకరణకు దారి తీస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారుల నిర్వహణను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించాలని నిర్ణయించారని, ఈ ఏజెన్సీలు వాహనదారుల నుంచి నిర్దేశిత యూజర్ చార్జీలు వసూలు చేయడం వల్ల గ్రామీణ ప్రజలపై పెనుభారానికి కారణమౌతుందన్నారు. అసలే పంటలు పండక రైతాంగం సతమతమౌతున్న తరుణంలో రోడ్లపై యూజర్ చార్జీలు వసూలు చేయాలని నిర్ణయించటం సహేతుకం కాదన్నారు. ప్రభుత్వమే రోడ్ల నిర్వహణ బాధ్యతలు చేపట్టి, యూజర్ చార్జీల భారం లేకుండా చూడాలని కోరారు. సమావేశంలో ఎస్టీయూ నాయకులు వెంకటయ్య పాల్గొన్నారు.

మరుగుదొడ్ల వినియోగం తప్పనిసరి

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా గురువారం వినుకొండ మండలం పరిధిలోని భారతపురం, నడిగడ్డ గ్రామపంచాయతీలో సర్పంచి తోట రమణకుమారి, దేవర సంతోషం అధ్యక్షతన అవగాహన సమావేశాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామంలో నివసిస్తున్న ప్రతిఒక్కరూ తప్పనిసరిగా మరుగుదొడ్లు ఉపయోగించుకోవాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి కుటుంబము మీ మరుగుదొడ్డిని నిరంతరము పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మరుగుదొడ్డి సదుపాయం లేని సామాజిక లేదా సామూహిక మరుగుదొడ్డిని వాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఎలిమెంట్స్ పాఠశాల విద్యార్థులు, మహిళలు, నడిగడ్డ హైస్కూల్ విద్యార్థులు, మహిళలు, సచివాలయం సిబ్బంది హైస్కూల్ టీచర్స్ కోటేశ్వరరావు, రవికిరణ్, రాంబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిపై కేసు నమోదు

విశాలాంధ్ర-నరసరావుపేట: భూ వివాదానికి సంబంధించి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆయన అనుచరులపై నరసరావు పేటకి చెందిన రైతు కొల్లా సాంబ శివరావు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నరసరావుపేట మండలం అరవపల్లిలో 2022లో సాంబ

శివరావు ఆరు ఎకరాల పొలం కొన్నారు. డబ్బులు కూడా సాంబ శివరావు చెల్లించారు. అనంతరం పొలం రిజిస్ట్రేషన్ చేయాలంటే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని కలవాలంటూ అనుచరులు బెదిరించారు. తమకు రూ.16 లక్షలు లంచం ఇస్తేనే రిజిస్ట్రేషన్ చెపిస్తామని గోపిరెడ్డి అనుచరులు సాంబశివరావును బెదిరించారు. లంచం ఇవ్వ లేదని మూడు రోజుల పాటు కుటుంబాన్ని చిత్రహింసలకు గురి చేశారని సాంబశివరావు ఆరోపిస్తూ తనకు న్యాయం చేయమని అప్పట్లో అనేక సార్లు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో సాంబశివరావు ఫిర్యాదును పోలీసులు పట్టించు కోలేదు. తనకు న్యాయం చేయాలని సాంబశివరావు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావును కలిసి మరోసారి ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు డాక్టర్ గోపిరెడ్డి పై కేసు కేసు నమోదు చేశారు.

వికలాంగులకు మిఠాయిలు పంపిణీ

విశాలాంధ్ర-దాచేపల్లి : సూర్య కిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గురువారం పలువురు దాతలు మిఠాయిలతో పాటు అన్నదానం చేశారు. వారిలో దేవరశెట్టి రోజా నాగేశ్వరరావు, గౌరీ లక్ష్మీ దంపతులు అన్నదానం చేశారు. అదేవిధంగా నారాయణపురానికి చెందిన మహిళ ఆషా మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయులు విద్యారాణి, శ్రీధర్ రెడ్డి, వెంకట రవీంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి బ్రాంచ్ కెనాల్‌లో ఇద్దరు బాలికల గల్లంతు

విశాలాంధ్ర - ఈపూరు : ముప్పాళ్ళ గ్రామంలో అద్దంకి బ్రాంచికెనాల్‌లో ఇద్దరు బాలికలు గల్లంతైన ఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు వనికుంట గ్రామానికి చెందిన తురిమెళ్ళవెంకట నాగాంజనేయ శర్మ ఓ దినపత్రికలో విలేకరిగా పని చేస్తున్నాడు. తన కుమార్తెలు యామిని(10) కావ్య (6)లను తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని ముప్పాళ్ళ గ్రామ సమీపంలోని అద్దంకి బ్రాంచి కెనాల్ మీదుగా వెళుతుండగా అదుపు తప్పి వాహనం కెనాల్‌లో పడింది. దీంతో ఇరువురి కుమార్తెలు కాలువలో



నీటమునిగి కొట్టుకొని పోగా కేకలు విని స్థానికులు శర్మను తాటి కొమ్మ అందించి కాపాడారు. ఘటనలో తన కుమార్తెలు గల్లంతు అవటంతో తీవ్ర మనోవేద నకు గురైన శర్మను పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. కాగా ఈ విషయమై పోలీసులను వివరణ కోరగా గల్లంతైన చిన్నారుల మృతదేహాలు లభించలేదని, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందిచే గాలింపు చర్యలు చేపట్టినట్లు ఈపూరు ఎస్.ఐ. ఉమామహేశ్వరరావు తెలిపారు. కాగా ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టిన తదుపరి వివరాలు వెల్లడిస్తా మని ఎస్ఐ తెలిపారు. కాగా శర్మ భార్య దీర్ఘకాలిక వ్యాధితో మంచాన ఉండగా, కుమార్తెలు కాలువలో గల్లంతవటం విచారకరం. కాగా శర్మ కుటుంబ సభ్యుల అనారోగ్యంతోపాటు, పలు రకాల ఆర్థిక సమస్యల నేపధ్యంలో తన కుమార్తెలతో కలిసి ఆత్మహత్యకు యత్నించారని, కూతుళ్ళను నీటిలోకి నెట్టి తాను దూకగా స్థానికులు కాపాడినట్లు కొందరు చెప్పన్నారు. ఘటన ఎలా జరిగిందన్న విలేకరుల ప్రశ్నకు విచారణ చేపడతామని ఎస్సై తెలిపారు. మండల తహసిల్దార్ నళిని ఘటన స్థలానికి చేరుకొని వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మహాధర్నా జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర-రెంటచింతల : ఈ నెల 26న జరిగే రైతులు, కార్మికులు ర్యాలీ, సభను జయప్రదం చేయాలని రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ నీలాద్రి రాంబాబు పిలుపునిచ్చారు. రెంటచింతలలో మెయిన్ రోడ్డుపై కరపత్రాలు పంచుకుంటూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ నీలాద్రి రాంబాబు కామ్రేడ్ పాలకుర్తి సత్తయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యవసాయ, కార్మిక రంగాలను కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు కట్టబెడుతున్న విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని, వ్యవసాయ ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధరను కల్పించాలని, అప్పుల ఊబిలో ఉన్న రైతన్నను రుణభారం నుంచి తప్పించాలని వ్యవసాయానికి కావలసిన పెట్టుబడిని సమకూర్చాలని, మూసివేసిన వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను వెంటనే తెరిపించి కార్మికులకు ఉపాధిని కల్పించాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వెంటనే విరమించుకోవాలని, కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జరిగే మహా ధర్నాలో కార్మికులు, రైతులు కలిసి ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు దానమ్మ, ఏసోబు, సత్యవతి, పెద్దోడు, సోములు, నరేంద్ర, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్య

విశాలాంధ్ర-దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని నారాయణపురంలో ఓ యువతి (21) గురువారం ఆత్మహత్య చేసుకుంది. అంజలి అనే యువతి శరీరంపై ఆయిల్ పోసుకొని నిప్పంటించుకుంది. దాంతో తీవ్ర గాయాలైన ఆమెను కుటుంబ సభ్యులు నరసరావుపేట ఆసుపత్రికి తీసుకెళ్లారు.

అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పాపారావు చెప్పారు.

దాసరి రాములమ్మకు ఘన నివాళి

విశాలాంధ్ర- పెదకూరపాడు : మండల పరిధిలోని ముసాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు దాసరి రాంబాబు మాతృమూర్తి దాసరి రాములమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, మండల తెలుగు యువత నాయకులు, హుస్సేనగరం ఎత్తిపోతల పథకం చైర్మన్ నెల్లూరు మల్లికార్జున్, క్లస్టర్ ఇంచార్జి అజీముల్లా, యువ నాయకులు ఆంధ్రప్రదేశ్ తెలుగు మహిళ నాదెండ్ల కల్పన నివాళులర్పించిన వారిలో ఉన్నారు. రాంబాబుకు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

గంగాధర్‌కు వాయిద్య కళాకారుల సంఘం నాయకులు సన్మానం

విశాలాంధ్ర-పెదకూరపాడు : ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా నియమితులైన నాయి బ్రాహ్మణ ముద్దుబిడ్డ మద్దిరాల గంగాధర్‌ను ఘనంగా సన్మానించారు. వాయిద్య కళాకారుల సంఘం నాయకులు పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో కష్టపడి పార్టీకి కృషి చేసిన వ్యక్తి గంగాధరకు నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టరీ నియమించడం హర్షనీయమని పలువురు గంగాధర్‌ను కొనియాడారు.

ఏలూరి బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కో-ఆపరేటివ్ బ్యాంకింగ్ రంగంలో 25 సంవత్సరాలుగా ఏలూరి బ్యాంక్ గుంటూరు జిల్లాలో అప్రతిహతంగా కొనసాగటం యన్.పి.ఏలు లేకుండా బ్యాంకును నడపటం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యము మరియు ఆహార మంత్రిత్వ శాఖా మంత్రి టి.జి.భరత్ అన్నారు. గురువారం మంత్రి భరత్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఏలూరి బ్యాంక్ గోరంట్ల శాఖను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఏలూరి గురవయ్య ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కస్టమర్లను, బ్యాంక్ సిబ్బందిని ప్రోత్సహిస్తూ బ్యాంకును విజయపథంలో నడపటం అభినందనీయమని అన్నారు. బ్యాంక్ చైర్మన్ ఏలూరి గురవయ్య మాట్లాడుతూ ప్రారంభం నుండి శ్రద్ధాశక్తులతో ప్రతిరోజూ బ్యాంక్ పని విధానాన్ని మెరుగుపర్చుకుంటూ కస్టమర్లకు ఉత్తమ సేవలు అందిస్తున్నామని అన్నారు. బ్యాంకు అభివృద్ధికి నిరంతరం పాటుపడిన సిబ్బందిని, అందుకు సహకరించిన కస్టమర్లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదల నుంచి అర్జీలు స్వీకరణ

విశాలాంధ్ర- తాడేపల్లి : కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని సీపీఐ మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య కోరారు. గురువారం సాయంత్రం తాడేపల్లి సలాం సెంటర్ రన్నింగ్ రూమ్ ప్రాంతాలలో నివాసముంటున్న పేదల వద్ద నుంచి ఇళ్ల స్థలాల అర్జీలను సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య స్వీకరించారు. ఈ సందర్భంగా కాశయ్య మాట్లాడుతూ పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇచ్చి పేదలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలని అన్నారు. పేదలకు ఇళ్ల స్థలాల సాధన కోసం సీపీఐ ఆంధ్రప్రదేశ్ కార్మిక వ్యవసాయ కార్మిక సంఘం పోరాటం చేస్తుందని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకొని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, రన్నింగ్ రూమ్ సలాం సెంటర్ ప్రాంతాలలోని మహిళలు పాల్గొన్నారు.

తారకరామ నగర్ రోడ్డు విస్తరణకు చర్యలు: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని తారకరామ నగర్ రోడ్‌ని మాస్టర్ ప్లాన్ మేరకు 60 అడుగులకు విస్తరణకు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. తొలుత డొంక ఫిక్స్ చేసి ఆక్రమణదారులకు నోటీసులు ఇవ్వాలన్నారు. స్థానిక తారకరామ నగర్‌లో ప్రతిపాదిత విస్తరణ రోడ్, నాయిబ్రాహ్మణ కాలనీ, ఏటీ అగ్రహారం, రెడ్డిపాలెం, మంగళదాస్ నగర్ తదితర ప్రాంతాల్లో పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులతో కలిసి కమిషనర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తారకరామ నగర్ మెయిన్ రోడ్‌ని మాస్టర్ ప్లాన్ మేరకు 60 అడుగులకు విస్తరణ చేయాల్సిన అవసరం ఉందని, విస్తరణపై ఇప్పటికే ప్రజాప్రతినిధులు, స్థానికులు పలు అర్జీలు ఇచ్చారన్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు తొలత డొంకని ఫిక్స్ చేసి ఆక్రమణదారులకు నోటీసులు ఇవ్వాలన్నారు. నోటీసుల గడువు అనంతరం ఆక్రమణల తొలగింపు చేపట్టి మాస్టర్ ప్లాన్ ప్రకారం 60 అడుగులకు విస్తరణ చేస్తామన్నారు. ఏటీ అగ్రహారం రిజర్వాయర్, పంప్ హౌస్‌ని పరిశీలించి, రిజర్వాయర్‌ని ప్రతి నెల నిర్దేశిత గడువులోగా శుభ్రం చేయాలనీ, రిజర్వాయర్ బోర్డ్ మీద శుభ్రం చేసిన తేదీని నోట్ చేయాలన్నారు. పంపింగ్ కేంద్రాల్లో మోటార్ల పనితీరుని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ఏమైనా మరమ్మతులు ఉంటే యుద్ధప్రాతిపదికన చేపట్టాలన్నారు. నాయిబ్రాహ్మణ కాలనీ, రెడ్డిపాలెంలో నూతన సీసీ రోడ్లను పరిశీలించి, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించని వాటికి బిల్లులు చెల్లించడం కుదరదని స్పష్టం చేశారు. మంగళదాస్ నగర్‌లో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తికి సమగ్ర అంచనాలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఈఈ కోటేశ్వరరావు, డిఈఈలు మధుసూదన్, రమేష్ బాబు, శ్రీనివాస్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

టీపీఎస్ సత్యనారాయణకు షోకాజ్ నోటీస్

నిర్దేశిత గడువులోగా ప్రభుత్వ సేవలు అందించాలని, నిర్లక్ష్యంగా ఉండే ఏ స్థాయి అధికారి పైన అయినా చర్యలు తీసుకుంటామని కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. గురువారం గడువు సమయం మించి ఫైల్ పరిష్కారం చేయకపోవడంపై పట్టణ ప్రణాళిక టీపీఎస్ సత్యనారాయణకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను నిర్దేశిత ప్రభుత్వ గడువు మేరకు పరిష్కారం చేయాలని, కొందరు అధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారన్నారు. గతంలో పలుమార్లు సేవలు అందించే అంశం, అర్జీలు పరిష్కార గడువుపై తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. టీపీఎస్ సత్యనారాయణ డీపీఎంఎస్‌లో ఓ భవనానికి సంబంధించిన ఫైల్ 25 రోజుల పాటు తన లాగిన్‌లో ఉంచడంపై ఆగ్రహం వ్యక్తం చేసి షోకాజ్ నోటీసు జారీ చేయాలని సిటీ ప్లానర్‌ని ఆదేశించారు.

గుంటూరు గాట్ టాలెంట్ షో కాంపిటీషన్స్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సలాం నమస్తే గుంటూరు సొసైటీ ఆధ్వర్యంలో గుంటూరు గాట్ టాలెంట్ షో కాంపిటీషన్స్ నిర్వహిస్తున్నట్టు సొసైటీ ఫౌండర్ డాక్టర్ షమా సుల్తానా తెలిపారు. గుంటూరు పొన్నూరు రోడ్డులో గల ఎం కన్వెన్షన్ హాల్లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టాలెంట్ షో పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సింగింగ్, డాన్స్, స్టాండ్ అప్ కామెడీ, మ్యాజిక్ షో, మ్యూజికల్ ఇన్స్ట్రుమెంట్స్, ఫ్యాషన్ షో, మెహందీ, పోయెట్రీ, ఫన్నీ ఆర్ మెసేజ్ ఓరియెంటెడ్ స్కిట్ లాంటి పోటీలను గుంటూరు పొన్నూరు రోడ్డు ఆంధ్ర ముస్లిం కాలేజ్ సమీపంలో ఉన్న ఎం కన్వెన్షన్ హాల్ లో డిసెంబర్ 1వ తేదీన, 8వ తేదీన లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. డిసెంబర్ 15న సెమీ ఫైనల్స్, 22న ఫైనల్స్ ఉంటాయన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.10 వేలు, ద్వితీయ బహుమతి రూ.5 వేలు, తృతీయ బహుమతి రూ.3 వేలు, రెండు కన్సలేషన్ బహుమతులు రూ.1000లు అందజేయనున్నట్లు వివరించారు. సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్, సూపర్ సీనియర్స్ విభాగాలలో న్యాయనిర్ణేతలు విజేతలను ప్రకటించి నగదు బహుమతి అందజేయడం జరుగుతుందన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు రూ.500లు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. వివరాలకు 7780747616, 8886466233 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ కరీం, అనిల్ కుమార్, రామనాథన్, అమ్మిశెట్టి గిరిధర్, సారిక, పి.నాగేశ్వరరావు, శరత్, సురేఖ, అల్లాభక్షు, షేక్ మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

దోబీ ఘాట్ల అభివృద్ధిలో వెంకటేశ్వర్లు కీలక పాత్ర

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దోబీ ఘాట్ల అభివృద్ధిలో పిడుగురాళ్ల వెంకటేశ్వర్లు కీలక పాత్ర వహించారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జనసేవా సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు కొనియాడారు. స్థానిక బ్రహ్మానంద స్టేడియం సమీపంలోని దోబీ ఘాట్లలో గురువారం సాయంత్రం గుంటూరు పట్టణ రజకజన సేవా సంఘం మాజీ అధ్యక్షులు పిడుగురాళ్ల వెంకటేశ్వర్లు 30వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జూపూడి శ్రీనివాసరావు దోబీ ఘాట్‌లో ఉన్న పిడుగురాళ్ల వెంకటేశ్వర్లు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పిడుగురాళ్ల వెంకటేశ్వర్లు కుమారుడు పిడుగురాళ్ల సురేష్‌బాబు, రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షులు ఈమని ఉమా మహేశ్వరరావు, మాజీ అధ్యక్షులు కె.వీరస్వామి, మాజీ కార్యదర్శి గుంటూరు గణేష్ బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీనియర్ నాయకులు లింగాల భిక్షం, బ్యాంక్ ఎంప్లాయీస్ ఓబీసీ సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటినాడ రాము, సీనియర్ నాయకులు ఆర్టీసీ ఆంజనేయులు, కుటుంబ సభ్యులు పిడుగురాళ్ల భాను ప్రసాద్, కాకుమాను ఉమా మహేశ్వరరావు, వేంపటి బాజీ,తదితరులు పాల్గొన్నారు.

అపార్ ఐడీ పూర్తి చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : చేబ్రోలులోని నడింపాలెం మండల పరిషత్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఎండీ ఖాసిం, మండల విద్యాశాఖాధికారి ఏవీహెచ్ ప్రసాద్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులందరికీ 100 శాతం అపార్ ఐడీ పూర్తిచేయాలని, ఎఫ్ఏ 2 పరీక్షల మార్కులు ఆన్‌లైన్‌లో సబ్మిట్ చేయాలని, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని అన్నారు. పాఠశాల రికార్డులను పరిశీలించి రికార్డులు పక్కాగా ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన ఆహార పదార్థాల నాణ్యత పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్నం భోజనం పథక ఆహార పదార్థాల నాణ్యతలో ఎటువంటి రాజీ పడవద్దని సూచించారు. ఉర్దూ డీఐ ఖాసిం మాట్లాడుతూ ఉర్దూ పాఠశాలల అభివృద్ధిలో ఎంఈఓ పాత్ర ఎంతో అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిరాజ్, షమీం అక్బర్, అర్షతున్నిసా పాల్గొన్నారు.

అక్రమ కేసులకు భయపడేది లేదు: గోపి రెడ్డి

విశాలాంధ్ర-నరసరావుపేట: అక్రమ కేసులకు భయపడేది లేదు చట్టపరంగా పోరాడతామని మాజీ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. స్థానిక గుంటూరు రోడ్డు లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ సెంట్రల్ ఆఫీస్ ఆదేశాల మేరకు నాపై అక్రమ కేసులు బనాయించారు. ఎటువంటి సాక్షాలు లేకుండా అవాస్తవ ఆరోపణలతో ఒక మతిస్థిమితం లేని బ్లాక్ మెయిలర్ వ్యక్తి పెట్టిన ఆరోపణల మేరకు నాపై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమని అన్నారు. కేసు పూర్వాపరాల్లోకి వెళితే పమిడిపాడు కు చెందిన కొల్లా సాంబశివరావు అనే వ్యక్తి ఎవరో నాకు తెలియదు, అతని ముఖం కూడా ఇంతవరకు నేను చూడలేదు. పోలీసు వారు కూడా ఎటువంటి విచారణ జరపకుండా, కేసులు పెట్టడం సమర్థనీయం కాదు. పోలీసు వారు పూర్తిగా విచారణ చేయండి, అవసరమైతే మమ్మల్ని విచారణకు పిలిచి అడగండి, ఏ సాక్షాలు లేకుండా అవాస్తవాలతో కూడిన ఆరోపణలపై అక్రమంగా కేసులు కట్టడం అనేది మంచి పద్ధతి కాదు. నిజమేంటో పోలీస్ వారికి కూడా తెలుసు, గత నాలుగు సంవత్సరాలుగా విచారణ చేస్తూనే ఉన్నారు వారికి అన్ని నిజాలు తెలుసు, కానీ తెలుగుదేశం పార్టీ నేతల ఒత్తిడి మేరకే ఈ తప్పుడు కేసులు బనాయిస్తున్నారు . ప్రస్తుతం ప్రభుత్వంలో ఎస్పీలు, ఐజిలు డీఐజీలు పైన కూడా గత వైసిపి ప్రభుత్వంతో అంటగారనే నెపంతో కేసులు పెట్టే పరిస్థితి ఉంది. రాష్ట్ర చరిత్రలో పోలీసు వారిపై కేసులు పెట్టడం ఎప్పుడూ లేదు, ఇప్పుడు కొత్తగా చూస్తున్నాం అన్నారు. భవిష్యత్తులో కూడా ఈ కూటమి ప్రభుత్వంతో అంటకాగి అక్రమ కేసులు పెట్టిన వారిపై తప్పునిసరిగా చర్యలు ఉంటాయన్నారు.

బిటెక్ టీసి పోయినది

గుంటూరు జిల్లా, పెదసందిపాడు మండలం, రాజుపాలెం గ్రామం, డోరు నెం.1-129ఎ కాపురస్తులు **నిడుమోలు శ్రీనివాసరావు గారి కుమారుడు నిడుమోలు శ్రీరామ్ జితేంద్ర (సెల్: 9743575178)** అను నేను నా పేరిటకు వి.ఆర్.ఎస్ అండ్. వై.ఆర్.యన్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాల వారు జారీచేసిన బిటెక్ (ఈ.సి.ఈ) ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ **సీరియల్ నెం. 308, అడ్మిషన్ నెం.454 ఒరిజినల్‌ను ది.04-11-2024న** కాకుమాను నుండి కొమ్మూరుకు వెళ్లుచుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

బి-ఫారం పట్టా పోయినది

గుంటూరు సిటి, గోరంట్ల, నగరాలు, ముసుస్వామి నగర్ 1వ లైను, వెంకటేశ్వర అపార్ట్‌మెంట్, ప్లాట్ నెంబరు 102 కాపరస్తులు లేటు **నూతలపాటి సుబ్బారావు గారి కుమారుడు నూతలపాటి సాంబశివరావు (సెల్: 9948125236)** అను నేను **ది.18-11-2024న** గుంటూరు సిటి, కొత్తపేట పరిధిలోని నాజ్ సెంటర్ నందు నా తండ్రి నూతలపాటి సుబ్బారావు గారికి చెందిన మంగళగిరి వార్డు నెం.5, సర్వే నెంబరు 223లోని 200 చదరపు గజముల స్థలము, డోరు నెం.5-165/ఏ/104 పూరిల్లు యొక్క బీ-ఫారం పట్టా ఒరిజినల్‌ను పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పైచిరునామాలో తెలియజేయగలరు.

బహిరంగ ప్రకటన

నాక్లయింట్ ఆంధ్రప్రదేశ్,గుంటూరుజిల్లా, కుంచనపల్లి, శ్రీ రామ స్నేహ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం.202 కాపురస్తురాలు శ్రీమతి దేవనబోయిన వింధ్య, W/o. Mr.దేవనబోయిన వెంకట రత్నం గారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటుకు చెందిన తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, రాంపల్లి గ్రామ సర్వే నెం.272 & 273 (సెక్టార్-A)లో ప్లాట్ నెం.87లో చ.గ.150లు లేక 125.4 చ.మీలు స్తలముకు హద్దులు.**తూర్పు:** ప్లాట్ నెం.100,**దక్షిణం:** ప్లాట్ నెం.86,**పడమర:**అ.20లు వెడల్పు రోడ్,**ఉత్తరం:** ప్లాట్ నెం.88లుకు చెందిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెంబర్లు 3742/2008 ది.02-06-2008 మరియు 5409/2008 ది.18-07-2008 యస్.ఆర్.ఓ. కీసర రంగారెడ్డి జిల్లాలో రిజిష్టరు కాబడిన దస్తావేజులను గుంటూరు సిటీ లోని పట్టాభిపురం నందు పోయినవని సదరు విషయమై యస్.హెచ్.ఓ. పట్టాభిపురం పోలీస్ వారికి ఫిర్యాదుచేసి ది.24-12-2020న వారి వద్ద నుండి నాన్ ట్రేసబుల్ సర్టిఫికేట్ పొందియున్నారని అట్టి ఆస్తికి చెందిన దస్తావేజులు దొరికియుండలేదని తెలియజేయుచూ షెడ్యూలు ఆస్తిపై ఋణం పొందబోవుచున్నందున ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, తనఖాలు, తాకట్లు, కోర్టుజప్తులు వగైరా వున్నయెడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోపు నాకుగాని నాక్లయింటుకు గాని తెలియజేయగలరు. గడువులోగా ఎట్టి క్లయిములు రానియెడల షెడ్యూలు ఆస్తి నిష్పేచి ఆస్తిగా భావించబడును. తదుపరి వచ్చు ఎట్టి క్లయిములు చెల్లనేరవు.

కాసు వెంకట రెడ్డి, అడ్వకేట్
డోర్.నెం. 6-14-13, 14/3 అరండల్‌పేట,
గుంటూరు- 522 002. సెల్ : 9346983822

విశాలాంధ్ర

ఇళ్ల స్థలాలకు 80 దరఖాస్తులు

విశాలాంధ్ర-తాడికొండ: ఇళ్ల స్థలాలు ఇచ్చి పేద లను ఆదుకోవాలని సీపీఐ తాడికొండ నియో జకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకర్ రావు కోరారు. ఈ మేరకు గురువారం 80 దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శి జి.హరి బాబుకు అందజేశారు. ఈ సందర్భంగా శివ శంకర్ రావు మాట్లాడారు. ఎన్నికల మ్యానిఫెస్టో కార్యక్రమం బాగా గ్రామీణ పేదలకు మూడు సెంట్లు, పట్టణ పేదలకు రెండు సెంట్లు స్థలం కేటాయిం చాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి రూపాయలు రూ.5 లక్షలు కేటాయించాలన్నారు. వ్యవ సాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, రేపూడి శ్రీనివాసరావు, తోకల అనురాధ పాల్గొన్నారు.

వలంటీర్లకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-పొన్నూరు: రాష్ట్ర ప్రభుత్వం వలంటీర్ల వ్యవస్థను కొనసాగించి పెండింగ్ జీతాలు అందించాలని గురువారం పొన్నూరు పట్టణం అంబేద్కర్ సెంటర్‌లో వలంటీర్లు ఆందోళన చేపట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం వలంటీర్లను కొనసాగించి రూ.10 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్, వలంటీర్ల రాష్ట్ర కార్యదర్శి జంగాల చైతన్య, పొన్నూరు వలంటీర్ల అధ్యక్షురాలు మహేశ్వరి, ఏఐటీయూసీ కార్యదర్శి ఆరేటి రామారావు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో శాంతిభద్రతలు

విశాలాంధ్ర-పెదకూర పాడు : గ్రామాల్లో శాంతి భద్రతల పరి రక్షణ కోసం పోలీస్ సేవలు ఏవిధంగా ఉపయోగపడుతు న్నాయో, సీసీ కెమెరాలు కూడా అంతే ఉపయోగపడుతున్నాయని డీఎస్పీ హనుమంతరావు అన్నారు. జీడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ బుజ్జి మాట్లాడుతూ మూడవ నేత్రం సీసీ కెమెరాలు అని, అవి గ్రామాల్లో జరిగే మంచి చెడులను చిత్రీకరిస్తూ నేరాలు, ఘోరాలను చూపుతూ తప్పు చేయాలని తలచే వారికి మూడో నేత్రం అంటే భయపడేలా చేయాలని బుజ్జి అన్నారు. ఈ సందర్భంగా అత్తిమాల రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా దొంగతనాలు అరికట్టవచ్చని మంచి చెడులను గుర్తించడమే కాకుండా గ్రామాలకు రక్షణగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ పత్తిపాటి సురేష్ గల్లా బాబురావు, భాష్యం ఆంజనేయులు రామ్ గోపాలరావు, ఎస్సై గిరిబాబు, టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ ముంతాజ్, 23 సీసీ కెమెరాల ను ఉచితంగా అందించిన అత్తోట మురళి, ముకుంద, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ విజ్ఞప్తి చేశారు. స్థానిక బ్రాడీపేటలోని ఓ హోటల్‌లో గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఏర్పాటు చేసిన కమీషన్ తమ పనిని వేగవంతం చేసి డిసెంబర్ చివరి నాటికి నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని అన్నారు.

26న గుంటూరులో ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మంగళగిరి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానా లను నిరసిస్తూ ఈ నెల 26వ తేదీన గుంటూరులో జరిగే మహా ప్రదర్శన, ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకర రావు, ఏఐటీయూసీ నియోజకవర్గ నాయ కులు చిన్ని సత్యనారాయణ, సీఐ టీయూ జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, సీనియర్ నాయకులు జేవీ రాఘవులు, ఏఐఎఫ్టీయూ నాయకులు కె.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళగిరి సీఐటీయూ కార్యాలయం లో గురువారం గుంటూరులో జరిగే ధర్నా, ప్రదర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేదని విమర్శించారు. ఎన్నో సంవత్సరాలు పోరాడి సాధించు కున్న కార్మిక హక్కులను కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కాలరాస్తుందని విమ ర్శించారు. దేశ వ్యాప్తంగా 576 ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 550 జిల్లా కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాలను నిర్వహించాలని పిలుపునిచ్చినట్లుగా తెలిపారు. ఈ విధానాలకు వ్యతిరే కంగా జరిగే ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం నాయకులు టి.ప్రసాద్ రెడ్డి, వల్లూరి భారతి, ఎం.పకీరయా, సీఐ టీయూ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వై.కమ లాకర్, ఎం.బాలాజీ, వివిధ ప్రజా సంఘాల నాయకులు టి.శ్రీని వాస రావు, కె.వెంకటేశ్వరరావు, డి.రామారావు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

విశాలాంధ్ర-పెదకాకాని : అఖిలపక్ష కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక సీఐటీయూ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ, రైతు కూలీ సంఘం నాయకులు దానబోయిన భాస్కరరావు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు పూనుకుందని అన్నారు. దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేసి అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం, వెలుగు నేషనల్ హెల్త్ మిషన్ సమగ్ర శిక్ష ఉపాధి హామీ స్కీం వర్కర్ల ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రైతుల ఉత్పత్తులకు ఉత్పత్తి ఖర్చు కుటుంబ శ్రమ విలువకు మరో 50 శాతం కలిపి కనీస మద్దతు ధర నిర్ణయించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు రుణ సౌకర్యం అమలు చేయాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, హమాలీ, ఆటో, రవాణా రంగ తది తర అసంఘటిత రంగాలలోని కార్మికు లకు సామాజిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ధరలు నియం త్రించి ప్రజా పంపిణీ పథకాన్ని విస్తృ తం చేసి ఆహార భద్రత కల్పించాలని, రైల్వే, ఎల్ఐసి, పోస్టల్, విద్యుత్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఉపసంహరించు కోవాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఈ నెల 26వ తేదీ ఉదయం 10 గంటలకు గుంటూరు శంకర్ విలాస్ సెంటర్ నుంచి మార్కెట్ సెంటర్ వరకు జరుగు ర్యాలీ అనంతరం బహిరంగ సభలో కార్మి కులు, ఉద్యోగ సంఘాలు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌టీయూ న్యూ జిల్లా నాయకులు కూరపాటి కోటయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి దీవి నరసింహారావు, కె.సత్యనారాయణ, వి.శివయ్య, బి.బాబురావు, బి.సాంబ య్య, ఏసుపాదం పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు పాలకులు ఊడిగం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో నిరసన ర్యాలీలు, బహిరంగ సభలను నిర్వహించాలని కేంద్ర కార్మిక సంఘాలు, జాతీయ రైతు సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా గుంటూరులో 26న జరిగే ర్యాలీ, బహిరంగ సభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీలు పిలుపునిచ్చారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లోని ఏఐటీయూసీ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంబానీ, ఆదాని లాంటి వ్యక్తులు, బడా కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ భారతదేశ కార్మికవర్గాన్ని, రైతాంగాన్ని కట్టుబానిసలుగా మారుస్తూ, వారి హక్కులను హరించి అన్ని వ్యవస్థలను ప్రైవేటీకరణ చేస్తున్న ఈ సందర్భంలో భారతదేశ రాజ్యాంగం ఆమోదిం చిన రోజు నవంబర్ 26న దేశవ్యాప్తంగా భారతదేశ కార్మిక వర్గం, రైతాంగం సంయుక్తంగా నిరసన ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించాలని నిర్ణయించా యన్నారు. జిల్లాలోని కార్మిక వర్గం, రైతాంగం పెద్దఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గుంటూ రు జిల్లా అధ్యక్షులు అకీటీ అరుణ్ కుమార్, సీఐటీయూ నగర కార్యదర్శి కె.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో హింసకు ముగింపు పలకాలి



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మణిపూర్‌లో మరో మారు తలెత్తిన తీవ్ర హింసాత్మక పరిస్థితులు యావత్ దేశాన్ని కలవరపెడుతున్నాయని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని ముగింపు పలకాలని వక్తలు విజ్ఞప్తి చేశారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో 'మణిపూర్ రావణకాష్టంకి బాధ్యులె వరు ?' అంశంపై సభ జరిగింది. ఈ సందర్భంగా విశ్లేషకులు ఆర్.వి సింగరయ్య మాట్లాడుతూ మణిపూ ర్‌లో హింస తీవ్రరూపం దాల్చడం పట్ల దేశ ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారని, అక్కడ శాంతిని తిరిగి నెలకొల్పేందుకు, అన్ని జాతుల హక్కులను పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకో వాల్సిన సమయం ఆసన్నమైంద న్నారు. ఈ నెల 7 నుండి ఇప్పటి వరకు చోటు చేసుకున్న వివిధ ఘట నల్లో 20 మంది వరకు మరణించార న్నారు. మేధావుల ఫోరం కన్వీనర్ పీఎస్ మూర్తి మాట్లాడుతూ గత 2023 మే నెలలో హింసాకాండ మొదలైనప్పటి నుండి జాతుల ఘర్ష ణలో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, 60 వేల మందికి పైగా నిరాశ్రయులయ్యారన్నారు. విద్యావేత్త సిహెచ్ అనంతరామయ్య మాట్లా డుతూ రాష్ట్రంలోని అన్ని తెగల హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే పూచీ పడాలని, చర్చలతో రాజకీయ పరిష్కారం కనుగొనాల న్నారు. పరిస్థితులు దిగజారటానికి కారకుడైన ముఖ్యమంత్రి బీరెన్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అధ్యాపకులు సుబ్బారెడ్డి, ఇంజనీర్ సదాశివం పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ తనిఖీ

విశాలాంధ్ర-కాకుమాను: స్థానిక పోలీస్ స్టేషన్‌ను గుంటూరు సౌత్ సబ్ డివిజన్ పోలీస్ అధికారి మల్లికార్జునరావు గురు వారం తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలలో భాగంగా ఆయన స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాకు మాను, పెదనందిపాడు గ్రామసచివాలయ మహిళా పోలీ సులతో సమావేశం నిర్వహించి రెండు మండలాల్లో మహిళలపై ఎటువంటి నేరాలు జరగకుండా చూడాలని, గ్రామ పెద్దల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాలను నియంత్రించాలని అన్నారు.

ఎడ్ల బండలాగు పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-దుగ్గి : మండ ల పరిధిలోని ధర్మవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ హరిహర బాలనాగేంద్ర స్వామి 34వ వార్షిక తిరునాళ్ళ మహోత్సవం పురస్కరిం చుకుని ఆలయ కమిటీ తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఎడ్ల బండలాగు బలప్రదర్శన పోటీలను ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా గురువారం ఆరుపళ్ళ విభాగంలోని ఎడ్ల జతను టీడీపీ సీనియర్ నాయకులు లింగా రమేష్, ఎగ్జిబిషన్ ప్రదర్శన ఎడ్ల జతను ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్ ప్రారంభించారు. ఈ పోటీలు హోరా హోరీగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి పులి హరి, మండల అధ్యక్షుడు తోటకూర శ్రీనివాసరావు, వంకమళ్ళ కోటేశ్వరరావు, కటకం రామారావు, గుండాల వెంకటేశ్వర్లు, ఆకుల రామలక్ష్మణ, గోళ్ళ ఆంజనేయులు, నాగేంద్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

24న ఫుట్బాల్ లీగ్ మ్యాచ్‌లు

విశాలాంధ్ర-గుంటూ రు సిటీ: గుంటూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన ఫుట్బాల్ లీగ్ మ్యాచ్‌లు ప్రారంభిస్తారని గుంటూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అండ్ స్టేట్ జాయింట్ సెక్రటరీ కుమ్మర క్రాంతికుమార్, జిల్లా సెక్రటరీ దుర్గ మోహన్ తెలియజేశారు. గురువారం వారు మీడియాతో మాట్లాడుతూ గుంటూరు లీగ్ మ్యాచ్ లు బాయ్స్ అండ్ గర్ల్స్ మరియు అన్ని క్యాటగిరీలకి సంబందించి మ్యాచ్‌లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాల యాలు, క్లబ్బులు ఈ లీగ్ మ్యాచ్‌లో పాల్గొంటాయి. ఈ లీగ్ మ్యాచ్‌లో పాల్గొనాలనే టీమ్స్ ఆర్గనైజింగ్ కమిటీ బ్రహ్మం కి ఫోన్ నెంబరు 7337585790లో తెలియజేయాలని అన్నారు.

శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం నుంచి అగ్రికల్చరల్ మిషన్ వైస్ చైర్మన్‌గా నియమితులైన మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డిని తాడేపల్లి బైపాస్ రోడ్‌లోని సిరి గ్రీన్ జువెలరీ అపార్ట్‌మెంట్ కుటుంబ సభ్యులు గురువారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొని శ్రీనివాస్ రెడ్డి దంపతులకు అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ వైస్ చైర్మన్ అనపర్తి రామకృష్ణారెడ్డి, మన్నవ శ్రీనివాస్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు శివ సాంబిరెడ్డి, తెలుగు రైతు గుంటూరు పార్లమెంట్ అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, టీడీపీ తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పంచారామాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు

విశాలాంధ్ర-అవనిగడ్డ, : కార్తీక మాస పర్వదినాలలో అవనిగడ్డ ఏపీఎస్ఆర్టీసీ డిపో నుండి ప్రసిద్ధ శైవ క్షేత్రాలకు ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు గురువారం ప్రకటనలో తెలిపారు. దివిసీమ పరిసరప్రాంత భక్తుల సౌకర్యార్థం ఏపీఎస్ఆర్టీసీ అవనిగడ్డ డిపో నుండి ప్రముఖ శైవ క్షేత్రాలకు, పంచారామాలకు ప్రత్యేక బస్సులు నడపబడుతున్నట్లు తెలిపారు. ప్రతి శని, ఆది వారాలలో పంచారామాలైన అమరావతి, భీమవరం,పాలకొల్లు, ద్రాక్షారామం , సామర్లకోటలను ఒకేరోజు దర్శించుకునే విధంగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేయుచున్నామని దీనిలో భాగంగా ఈనెల 23వతేదీ శనివారం రాత్రి 11:30 గంటలకు అవనిగడ్డ డిపో నుండి పంచారామాలకు బస్సు బయలుదేరుతుందని. ఈ బస్సు నకు ఒక్కొక్కరికి చార్జీ ?.1245/- లు మాత్రమే. ఈ పంచారామాలు బస్సులకు రిజర్వేషన్ ఓపెన్ చేసామని ఆసక్తిగల భక్తులు వెంటనే సీట్లు రిజర్వేషన్ చేయించుకోవలసినదిగా కోరారు. సమూహము(బ్యాచ్)గా వెళ్ళే భక్తులు కోరిక మేరకు వారికి అనుకూలమైన తేదీలలో, అనుకూలమైన దేవాలయాలకు సందర్శించే విధంగా స్పెషల్ టూర్ ప్రోగ్రామ్స్ కూడా ఏర్పాటు చేయబడుతుంది అన్నారు ఈ నెల 23 వ తేదీ శనివారం తెల్లవారుఝామున గం.03.30 లకు ప్రసిద్ధ వెంకటేశ్వర స్వామి క్షేత్రమైన వాడపల్లికి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయబడినది ఈ బస్సునకు రిజర్వేషన్ సదుపాయం కలదు .కావున ఆసక్తి ప్రయాణికులు వెంటనే రిజర్వేషన్ చేయించుకోవాల్సిందిగా కోరుతున్నామన్నారు. అవనిగడ్డ డిపో నుండి కార్తీక మాసం మొత్తం ప్రతిరోజు ఉదయం 6 గంటలకు అవనిగడ్డ నుండి శ్రీశైలం వరకు సూపర్ లగ్జరీ స్పెషల్ బస్సు నడపబడుతుందని, శబరిమలైకు డిపోకు ఇటీవల వచ్చిన కొత్త బస్సులు ఏర్పాటు చేయబడిందని చెప్పారు. వివరములకు 9959225466, 9963658630, లను సంప్రదించాలని,సీటు రిజర్వేషన్ కొరకు 70363 35079.నెంబరును సంప్రదించాలని డిఎం కోరారు.

కృష్ణా యూనివర్సిటీలో భారత్ ఎలక్ట్రానిక్స్ సంస్థ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : మచిలీపట్నం కృష్ణా విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం భారత్ ఎలక్ట్రానిక్స్ సంస్థ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించింది. కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కళాశాలల నుండి 2024 సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసిన దాదాపు 350 మంది ఎలక్ట్రానిక్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఈ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్‌కు హాజరయ్యారని భారత్ ఎలక్ట్రానిక్ (బెల్ కంపెనీ) ప్రతినిదులు తెలిపారు. డ్రైవ్‌లో భాగంగా బెల్ సంస్థ నిర్వహించిన రాత పరీక్షకు కావలసిన అన్ని సదుపాయాలను కృష్ణా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల కల్పించింది. ఈ పరీక్షకు కృష్ణా యూనివర్శిటీ ఇంజనీరింగ్ విద్యార్థులతో పాటు వాసవి, గుడ్లవల్లేరు, ఉషారామ తదితర కళాశాలల విద్యార్థులు హాజరయ్యారని బెల్ కంపెనీ ప్రతినిదులు తెలిపారు.

పవర్ లిఫ్టింగ్ పోటీలకు పెడన క్రీడాకారులు ఎంపిక

విశాలాంధ్ర-పెడన: హైదరాబాద్ లోని తెలుగు లలిత భవన్ లో జరగనున్న పవర్ లిఫ్టింగ్ పోటీలకు పెడన క్రీడాకారులు ఎంపికైనట్లు రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ సెక్రటరీ దినేష్ బాబు గురువారం తెలిపారు. కేటగిరీల వారీగా 66,74,83,120 కేజీల విభాగాలలో డిసెంబర్ 8 నుండి 11వ తేదీ వరకు ఈ పవర్ లిఫ్టింగ్ పోటీలు జరుగుతాయని అన్నారు. ట్రైనర్ వీరకోట సుబ్రహ్మణ్యం తర్ఫీదు ఇస్తున్నారని అన్నారు.

వ్యాయామం తర్వాత బాదం పప్పు తింటేే ఉత్తమ ఫలితాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బాదంపప్పులను క్రమం తప్పకుండా తినడం వల్ల కండరాల పనితీరు మెరుగుపడటం, నొప్పి, కండరాల దెబ్బతినడం తగ్గి.. వ్యాయామం తర్వాత కోలుకోవడానికి సహాయపడుతుందని ఒక కొత్త అధ్యయనం కనుగొంది. ఈ కొత్త అధ్యయనం, వ్యాయామం తర్వాత కోలుకోవటాన్ని బాదం ఎలా ప్రభావితం చేస్తుందో, అన్వేషించే శాస్త్రీయ ఆధారాలను పెంచుతుంది. మునుపటి అధ్యయనాలు అలసట, వ్యాయామ జీవక్రియ యొక్క భావాలపై బాదం యొక్క ప్రభావాన్ని పరిశోధించాయి. ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా నిధులు సమకూర్చిన ఈ కొత్త అధ్యయనం, కరెంట్ డెవలప్‌మెంట్స్ ఇన్ న్యూట్రిషన్‌లో ప్రచురించబడింది.

భారతదేశంలో ఒప్పో ఫైండ్ ఎక్స్8 సిరీస్ విడుదల

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో ఫైండ్ ఎక్స్8 సిరీస్‌ను విడుదల చేశామని ఒప్పో ఇండియా ప్రకటించింది. ఆవిష్కరణ వారసత్వానికి నిదర్శనంగా ఒప్పో తన ఫైండ్ ఎక్స్8 సిరీస్ ఫ్లాగ్‌షిప్ మీడియాటెక్ డైమెన్సిటీ 9400 ఎస్ఓసీ, రెండు టెలిఫోటో స్నాపర్‌లతో కూడిన పాత్ బ్రేకింగ్ క్వాడ్ కెమెరా సిస్టమ్, అధిక సాంద్రత కలిగిన వేగవంతమైన చార్జింగ్ సిలికాన్ కార్బైడ్ బ్యాటరీ, కలర్ ఓఎస్ 15 ఫోటోగ్రఫీ, ప్రొడక్టివిటీ కోసం ఏఐ ఫీచర్‌ల హోస్ట్.. ఇవన్నీ ఒక ఐపీ68, ఐపీ 69 రేటెడ్ మన్నికైన ఇంకా తేలికైన నిర్మాణంలో కలిగి ఉన్నాయి. ఫైండ్ ఎక్స్8 సిరీస్ డిసెంబర్ 3 నుంచి ఒప్పో ఈ-స్టోర్, ఫ్లిప్కార్ట్, మెయిన్ లైన్ రిటైల్ అవుట్‌లెట్‌లలో అందుబాటులో ఉంటాయి.

ఎమ్మెల్యే వెనిగళ్లకు టూవీలర్స్ యూనియన్ కృతజ్ఞతలు

విశాలాంధ్ర-కూచిపూడి : రాష్ట్రంలో ద్విచక్ర వాహన మెకానికులు పడుతున్న ఇబ్బందులను, ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీ సాక్షిగా గుడివాడ ఎమ్మెల్యే వెనిగళ్ళ రాము సమావేశాలలో (బుధవారం) ప్రస్తావించినందుకు మొవ్వ మండల టు వీలర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గురువారం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తమ సమస్యల పరిష్కారానికి కూడా ఆయన నడుం బిగించి చర్యలు చేపట్టాలని కోరారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడుపిట్టు శ్రీనివాసరావు, అధ్యక్షుడు ఎస్ కె రియాజ్, ఉపాధ్యక్షులు వీడియో శివ నాగేశ్వరరావు కసుకుర్తి శ్రీనివాసరావు మరియు కార్యవర్గ సభ్యులు రాముకు పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు.

భగవాన్ శ్రీ షిరిడీ సాయిబాబా భక్తి కార్యక్రమం

విశాలాంధ్ర-అవనిగడ్డ, : విద్యాసంస్థల కరస్పాండెంట్ దుట్టా ఉమా మహేశ్వరరావు - వెంకట వసుమతి దంపతుల ఆధ్వర్యంలో ఎస్వీఎల్ క్రాంతి జూనియర్, డిగ్రీ కళాశాల ఆవరణలో అమ్ముల సాంబశివరావు గురువు ఆశీస్సులతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. దుట్టా ఉమా మహేశ్వరరావు - వెంకట వసుమతి దంపతులు, విద్యార్థులచే సాయి పురోహిత్ పీ.పద్మావతి సామూహిక సాయి సత్యవ్రతాలు, విరాట్ సాయి స్తోత్రం, బాబా నిత్య ప్రార్ధన పఠనం నిర్వహించారు. ఉదయం సాయిబాబా వారికి కాకడ హారతి, సాయిబాబా వారికి సుప్రభాతం, సాయినాధునికి అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం బాబావారికి ఊరేగింపు, హారతి నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొనగా కళాశాల సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

విద్యుత్ ప్రమాదబాధితుడిని ఆదుకోవాలి

విశాలాంధ్ర-కంచికచర్ల: డ్యూటీలో కరెంట్ షాక్ కు గురైన క్రషర్ లారీ డ్రైవర్ పిన్నటి శ్రీనుకు మెరుగైన వైద్యం అందించి, నష్టపరిహారం యాజమాన్యం చెల్లించాలని డిమాండ్ చేస్తూ క్రషర్ లారీ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఏం.సోమేశ్వరావు మాట్లాడుతూ విజయలక్ష్మి క్రషర్ లో పనిచేస్తూ ప్రమాదానికి గురైన శీను కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కార్మికునికి కనీసం యజమాని పరామర్శించక పోవడం దుర్మార్గ మన్నారు.కంచికచర్ల మండల పరిధిలో ఉన్న పరిటాల,దొనబండ క్వారీలు,క్రషర్లలో కార్మికులకు ప్రమాదాలు జరుగుతున్నా అధికారు లు తగిన రీతిలో స్పందించకపోవడం శోచనీయమన్నారు.ప్రమాదానికి గురైన శీను కుటుంబానికి విజయ లక్ష్మి క్రషర్ యజమాని నష్టపరిహారం అందించి,మెరుగైన వైద్య సేవలు ఆకార్మికుడికి అందించాలని, లేని పక్షంలో కార్మికులందరినీ కలుపుకొని ఆందోళన చేపడతామని హెచ్చ రించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా నాయకు లు ఎం.సోమేశ్వరరావు,దుర్గా, రమేష్,శశి స్ధానిక లారీ డ్రైవర్స్ యూనియన్ షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

కొడాలి భక్తపాల్‌కు అవార్డు

విశాలాంధ్ర-ఘంటసాల: కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని ఘంటసాల గ్రామానికి చెందిన కొడాలి భక్తపాల్ కు నేషనల్ ఇండిపెండెంట్ బిషప్ కౌన్సిల్ ఆధ్వర్యంలో డిల్లిలో గురువారం జరిగిన నేషనల్ అవార్డ్ కార్యక్రమంలో క్రైస్తవ సేవ సామాజిక వాదిగా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భక్తపాల్ క్రైస్తవ సమాజంతో పాటు సామాజికంగా చేసిన పలు సేవా కార్యక్రమాలను కొనియాడారు. అతి చిన్న గ్రామం నుండి డిల్లి స్థాయికి పేరు ప్రఖ్యాతలు గాంచిన భక్తపాల్ సేవలు అమోగమని అన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో ఆ సంస్థ చైర్మన్ మార్టిన్ కాట్రగడ్డ, ఆంధ్ర ప్రదేశ్ ప్రెసిడెంట్ డేవిడ్ మనోహర్, దహించు అగ్ని మినిస్ట్రీస్ పాస్టర్ ధామస్, బారతీయ జనతాపార్టీ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ చుబ్బా ఎఓ, సుప్రీం కోర్ట్ ప్రముఖ న్యాయవాది వరప్రసాద్, క్రైస్తవ నాయకులు పసుమర్తి జాకబ్ కుమార్, ఇతర నాయకులు పాల్గొన్నారు.